# కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ శనివారం 22 ఫిబ్రవరి 2025

సంపుటి: 14, సంచిక: 322 పేజీలు 9, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## హోటల్ తాజ్ బంజారా సీజ్

పన్ను కట్టనందుకు జిహెచ్ఎంసి షాక్




2

## శ్రీచైతన్యలో ఇంటర్ బాలిక ఆత్మహత్య



2

# ఏపీ జల దోపిడీకి... హారతులు పట్టిన కేసీఆర్

## 12 ఏళ్ల మోడీ,10 ఏళ్ల కేసీఆర్ పాలనపై చర్చకు సిద్ధం

- కేసీఆర్, కిషన్ రెడ్డికి సీఎం రేవంత్ బహిరంగ సవాల్
- చర్చలో తాను ఓడితే ముక్కు నేలకు రాస్తానని ప్రకటన.
- పాలమూరు ప్రాజెక్టులను ఎండగట్టి ద్రోహి చేసిన కేసీఆర్
- ఉమ్మడి జిల్లా అభివృద్ధికి ఎన్ని కోట్లయినా ఖర్చు చేస్తా
- మెడికల్ కాలేజీకి చిట్టెం నర్సిరెడ్డి పేరు ఖరారు
- నారాయణపేట జిల్లాలో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన



కేసీఆర్ కొడతాడంట... కొట్టేది హాఫా, ఫుల్ బాటిలా అంటూ ఎద్దేవా

నా మీద పగతో మక్తల్, నారాయణపేట, కొడంగల్ ప్రాజెక్టులను పక్కన పడేశారు

**నారాయణపేట, ఫిబ్రవరి 21(నిఘా న్యూస్):** పదేళ్ల బీఆర్ఎస్ పాలన 11 ఏళ్లు మోదీ పాలన, ఏడాది కాంగ్రెస్ పాలనపై బహిరంగ చర్చకు సిద్ధమా అని సీఎం రేంవత్ అన్నారు. కేసీఆర్, కిషన్ రెడ్డి చర్చకు రావాలని అన్నారు.చర్చలో తాను ఓడితే ముక్కు నేలకు రాస్తానని రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, కేంద్రమంత్రి కిషన్ రెడ్డిలకు ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు.ప్రజాపాలన బాగలేదని ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయన్నారు. తాము అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 55 వేల ఉద్యగాలు ఇచ్చాం. .21 వేల కోట్ల రైతు రుణాలు

..మిగతా 2లో



## ఏపీ మిర్చికి అంతర్జాతీయ మార్కెట్ కల్పించాలి

### మిర్చి సమస్యలపై కేంద్ర మంత్రితో చర్చలు

### మిర్చికి రూ.11,600 పైగా మద్దతు ధర ఇవ్వాలి

### శివరాజ్‌సింగ్ చౌహాన్‌తో రామ్మోహన్ నాయుడు చర్చలు

**న్యూఢిల్లీ ఫిబ్రవరి 21 (నిఘా న్యూస్):** ఏపీలోని మిర్చి రైతులను ఆదుకోవాలని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను కోరామని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు తెలిపారు. మిర్చికి రూ.11,600 పైగా మద్దతు ధర ఇవ్వాలని కేంద్రాన్ని విజ్ఞప్తి చేశామన్నారు. దిల్లీలో కేంద్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కీలక సమావేశం అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. మిర్చి ఎగుమతులు, ఏపీ మిర్చికి అంతర్జాతీయ మార్కెట్ కల్పించే అంశంపై భేటీలో చర్చించామని అన్నారు. సమస్య చెప్పిన వెంటనే కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ స్పందించారు. ఎగుమతిదారులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని అన్నారు. మార్కెట్ ధర, ఉత్పత్తి ఖర్చుకు మధ్య తేడా పరిశీలిస్తామన్నారు. ఏపీలో మిర్చి రైతులు కష్టాల్లో ఉన్నారని చెప్పాం. రాయలసీమ, గుంటూరు, పల్నాడు జిల్లాల మిర్చి రైతులకు లబ్ధి కలిగేలా అన్ని చర్యలు తీసుకుంటామని రామ్మోహన్ నాయుడు తెలిపారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజ్ఞప్తితో ఏపీ మిర్చి రైతుల సమస్యలపై కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి చర్యలు చేపట్టినట్లు రామ్మోహన్ నాయుడు తెలిపారు. మిర్చి రైతుల సమస్యలను సీఎం చంద్రబాబు కేంద్రం దృష్టికి తీసుకెళ్లారని, మిర్చి ఎగుమతులు పెంచేందుకు ఉన్న అవకాశాలను పరిశీలిస్తున్నామన్నారు. మిర్చి రైతుల సమస్యలపై శివరాజ్ సింగ్ చౌహాన్‌తో సుదీర్ఘ సమావేశం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున

..మిగతా 2లో

## రెండు కేసులూ కొట్టేయండి

### హైకోర్టులో కేటీఆర్ రెండు వేర్వేరు పిటిషన్లు



**హైదరాబాద్ ఫిబ్రవరి 21(నిఘా న్యూస్):** భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ హైకోర్టులో రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు. బంజారాహిల్స్, ముషీరాబాద్ పీఎస్‌లలో నమోద్కైన కేసులు కొట్టేయాలని

..మిగతా 2లో

## ప్రపంచ శక్తి కేంద్రంగా భారత్

### భారత్ నుంచి ప్రపంచస్థాయి నాయకులు తయారు కావాలి: మోదీ




**న్యూఢిల్లీ ఫిబ్రవరి 21 (నిఘా న్యూస్):** భారతదేశం నుంచి ప్రపంచస్థాయి నాయకులు తయారుకావాలని ప్రధాని నరేంద్ర మోదీ ఆకాంక్షించారు. రాజకీయాలు, క్రీడలు, కళలు, మీడియా, ఆధ్యాత్మికం, బ్యూరోక్రసీ, వ్యాపారం సహా అన్ని రంగాల నుంచి ప్రపంచ స్థాయి లీడర్లు రావాలని ఆయన పిలుపునిచ్చారు. దిల్లీలోని భారత మండపంలో స్కూల్ ఆఫ్ అల్టిమేట్ లీడర్‌షిప్ (సోల్) సదస్సును ప్రారంభించిన ప్రధాని మోదీ ప్రపంచ సమస్యలు, అవసరాలను

..మిగతా 2లో



## తెలంగాణ ద్రోహులు కాంగ్రెస్, చంద్రబాబు!

### మాజీ మంత్రి జగదీష్ రెడ్డి

**హైదరాబాద్ ఫిబ్రవరి 21(నిఘా న్యూస్):** నీటి దోపిడీ బీఆర్ఎస్ నేతలపై విమర్శలు చేయడం మానేసి కేంద్రం, చంద్రబాబును ప్రశ్నించాలని కాంగ్రెస్‌పై బిఆర్ఎస్ నేతలు విమర్శలు గుప్పించారు. తెలంగాణకు ఏమైనా ద్రోహం జరిగిందంటే దానికి కాంగ్రెస్ పార్టీ, బీజేపీ,చంద్రబాబు నాయుడు, ఆయన శిష్యుడు రేవంత్ రెడ్డి బాధ్యులని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ అవినీతి గురించి ప్రజలే మాట్లాడుకుంటున్నారని చెప్పారు. తెలంగాణ దాచిపెట్టుకున్న కృష్ణా నీళ్లను ఏపీ ఎత్తుకెళ్తున్నా రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తున్నది. ఏపీ నీటి దోపిడీతో తెలంగాణలో సాగు, తాగు నీళ్లకు కటకట ఏర్పడే పరిస్థితి ఉందని చెప్పారు. తెలంగాణ కోసమే పుట్టిన పార్టీ బీఆర్ఎస్ అని చెప్పారు. నీళ్లలో నిప్పులు పుట్టించి ఉద్యమం నడిపిన పార్టీ తమదన్నారు. తెలంగాణపై అన్ని విషయాల్లో పరిశోధించిన నాయకుడు కేసీఆర్ అని చెప్పారు. నీటి వాటాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి కనీస సోయి లేదని విమర్శించారు. తెలంగాణ భవన్‌లో మాజీ ఎమ్మెల్యేలు గ్యాదరి కిశోర్, బొల్ల మల్లయ్య యాదవ్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. కృష్ణా నీళ్ల దోపిడీ జరుగుతున్నదని, అడ్డుకోవాలని హరీశ్ రావు

..మిగతా 2లో

## మహిళా సంఘాల సభ్యులకు డ్రెస్ కోడ్

- వెయ్యి కోట్లతో నాణ్యమైన రెండు జతల చీరలు
- ఐకెపి ద్వారా మహిళలకు పెట్రోల్ బంకులు, 600 ఆర్టీసీ బస్సులు
- సోలార్ పార్కుల ద్వారా 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి
- మహిళా ఉత్పత్తుల విక్రయానికి వెయ్యి కోట్లతో మూడు ఎకరాలలో మార్కెట్ సదుపాయం



2



## బీజేపీకి బీ టీమ్‌లా మారిన కాంగ్రెస్

### రాహుల్‌కు గట్టి కౌంటర్ ఇచ్చిన మాయావతి

**న్యూఢిల్లీ ఫిబ్రవరి 21 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి బీఎస్పీ నేత మాయావతి గట్టి కౌంటర్ ఇచ్చింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి బీ టీమ్‌లా కాంగ్రెస్ వ్యవహరించిందని, దాని వల్లే ఢిల్లీలో బీజేపీ గెలిచినట్లు మాయావతి పేర్కొన్నారు. అయితే ఎన్నికల సమయంలో ఇండియా కూటమికి బీఎస్పీ మద్దతు ఇవ్వలేదని, ఇది

..మిగతా 2లో

## కలవరం కలిగిస్తున్న జీబీఎస్ వ్యాధి

కర్నూలులో మరో కేసు నమోదు

అప్రమత్తం అయిన వైద్యాధికారులు




2

## పోటీ నుండి తప్పుకున్న బీఆర్ఎస్

### జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఏకగ్రీవం

**హైదరాబాద్ ఫిబ్రవరి 21(నిఘా న్యూస్):** జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవమైంది. ఇద్దరు బీఆర్ఎస్ కార్పొరేటర్లు నామినేషన్‌ను ఉపసంహరించుకోవడంతో స్టాండింగ్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం అయ్యింది. బలం లేకపోవడంతో స్టాండింగ్ కమిటీ ఎన్నికలకు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు దూరంగా ఉన్నాయి. జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీలో 15 మంది సభ్యులకు గాను 17 నామినేషన్లు దాఖలయ్యాయి. ఎఐఎంఐఎం నుంచి 8 మంది, కాంగ్రెస్ నుంచి ఏడుగురు, బీఆర్ఎస్‌కు చెందిన ఇద్దరు కార్పొరేటర్లు నామినేషన్లు దాఖలు

..మిగతా 2లో





# ప్రపంచ శక్తి కేంద్రంగా భారత్

మొదటి పేజీ తరువాయి...

తీర్చే మేధస్సు కలిగిన నాయకులు తయారు కావాలని పేర్కొన్నారు.

**ప్రపంచ శక్తి కేంద్రంగా భారత్**

ప్రస్తుతం భారత్ ప్రపంచ శక్తి కేంద్రంగా అవతరిస్తోందని మోదీ చెప్పారు. ఈ ఒరవడిని మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లే శక్తిసామర్థ్యాలను నాయకులు అలవర్చుకోవాలని సూచించారు. ఈ మేరకు నాయకులను తయారుచేసే విషయంలో 'సోల్' గేమ్ ఛేంజర్‌గా నిలుస్తుందని ఆయన ఆకాంక్షించారు. ఒకప్పుడు మహా రాష్ట్ర నుంచి విడిపోయిన గుజరాత్ ఎలాంటి వనరులు లేకుండా ఎలా అభివృద్ధి చెందుతుందని అనే ఆందోళన వ్యక్తమైందని మోదీ గుర్తుచేశారు. అయితే ఆ రాష్ట్రంలో ఉన్న నాయకుల కారణంగానే గుజరాత్ మంచి అభివృద్ధి సాధించిందని పేర్కొన్నారు.

ఈ సదస్సులో భూటాన్ ప్రధాని దషో షేరింగ్ తోబ్గే కూడా పాల్గొన్నారు. 'సోల్' అనేది నరేంద్ర మోదీకి వచ్చిన 'కళాత్మక ఆలోచన' అని తోబ్గే అభివర్ణించారు. భారతదేశానికి సేవ చేయ డానికి అనుగుణంగా యువతను శక్తివంతం చేయడంలో మోదీ కున్న అచంచలమైన నిబద్ధతకు ఇది నిదర్శమని పేర్కొన్నారు. మోదీని తన 'గురువు, అన్నయ్య'గా తోబ్గే పేర్కొన్నారు. ఆయనను కలిసినప్పుడు ప్రజా సేవకుడిగా మరింత కష్టపడి పనిచేయడానికి తనకు ప్రేరణ లభిస్తుందని అన్నారు.

# శ్రీచైతన్యలో ఇంటర్ బాలిక ఆత్మహత్య

**ఖమ్మం ఫిబ్రవరి 21(నిఘా న్యూస్):** ఖమ్మం పట్టణంలోని శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో ఓ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్నది. శుక్రవారం ఉదయం ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువు తున్న డీ.యోగ నందిని (17) అనే విద్యార్థిని కాలేజీ హాస్టల్‌లోని తన గదిలో ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్ప డింది. ఉదయం గమనించిన తోటి విద్యార్థులు సిబ్బందికి వెల్లడించారు. దీంతో ఆమెను ప్రభుత్వ దవాఖానకు తరలిం చారు. అయితే అప్పటికే ఆమె చనిపోయినట్లు వైద్యులు నిర్ధారిం చారు. విషయాన్ని ఆమె కుటుంబ సభ్యులకు తెలియజేశారు. కాగా విద్యార్థిని ఆత్మహత్యకు గల కార ణాలు తెలియాల్సి ఉ ంది. విషయం తెలుసుకున్న విద్యార్థి సంఘాలు హాస్పిటల్ వద్ద ఆందోళకు దిగారు. ఆమె కుటుంబ సభ్యులకు తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# తెలంగాణ ద్రోహులు కాంగ్రెస్, చంద్రబాబు!

మొదటి పేజీ తరువాయి...

సలహా ఇచ్చారన్నారు. శ్రీశైలం, సాగర్ ప్రాజెక్టుల్లో వాటాకు మించి ఏపీ నీళ్లు తీసుకెళ్తున్నదని చెప్పారు. సాగర్ ఎడమ కాలువ కింద సాగు, తాగు నీటికి ఇబ్బంది పడే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. మన హక్కుగా ఉన్న 123 టీఎంసీల గురించి మాట్లాడాలన్నారు. ? మంత్రుల అవినీతి సంపాదన చిట్టా మా దగ్గర ఉంది. ప్రజలు కూడా చర్చించుకుంటున్నారు. కాంగ్రెస్ కార్యకర్తల దగ్గర మంత్రులు కమిషన్ తీసుకుంటున్నారు. పంటలను కాపాడుకోవడానికి సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించేందుకు మనకు దక్కాల్సిన కృష్ణా జలాలు దక్కాలి. దీనికోసం బీఆర్ఎస్ ఎంతకైనా తెగిస్తుంది. మంత్రులు కృష్ణా జలాలపై సోయి లేకుండా సొల్లు పురాణం చెబుతున్నారు. కాళేశ్వరాన్ని ఎండబెట్టారు కాబట్టే గతంలో మాదిరిగా సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాలకు నీళ్లు రావడం లేదు. కేసీఆర్‌ను తిట్టడం బంద్ చేసి కృష్ణా జలాల వాటాను సాధించు కోవడం మీద మంత్రులు దృష్టి పెట్టాలి. మా హయాంలో పదిహేడు పంట సీజన్లకు నీళ్లిచ్చాం. కేసీఆర్ హయంలో ఏపీకి నీళ్లు అక్రమంగా తరలిస్తే ఇన్ని పంటలు పండటం సాధ్యమా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో పెరిగిన పంట విస్తీర్ణం, పంట ఉత్పత్తికి సాగునీళ్ల సక్రమ వాడకమే కారణం. సర్పంచ్‌కు కూడా సమాధానం చెప్పలేని స్థాయి కాంగ్రెస్ నేతలది. వీళ్లా కేసీఆర్ గురించి మాట్లాడేది. ఇప్పటికైనా సోయి తెచ్చుకుని సాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల్లో తెలంగాణకు న్యాయమైన వాటా దక్కేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలి. అసలు నీళ్లను ఎట్లా కొలుస్తారో కాంగ్రెస్ నేతలకు తెలుసా. ఉద్యమం నుంచే టీఎంసీల గురించి తెలంగాణ ప్రజలకు కేసీఆర్ అవగాహన కల్పించారు. కేసీఆర్‌ను విమర్శించడానికి కిషన్ రెడ్డి, బండి సంజయ్‌కి సిగ్గుండాలి. కేంద్ర మంత్రులుగా ఉన్న వారికే కేఆర్ఎంబీ అధికారులతో మాట్లాడి తెలంగాణకు రావల్సిన నీళ్లు సాధించడం చేతకాదా అని జగదీశ్‌రెడ్డి ప్రశ్నించారు.

# పోటీ నుండి తప్పుకున్న బీఆర్ఎస్

మొదటి పేజీ తరువాయి...

చేశారు. అయితే ఇద్దరు బీఆర్ఎస్ కార్పొరేటర్లు తమ నామినేషన్‌ను విత్‌డ్రా చేసుకున్నారు. దీంతో ఎన్నిక ఏకగ్రీవమైంది. 15 మంది స్టాండింగ్ కమిటీలో ఎంఐఎం నుంచి 8, కాంగ్రెస్ నుంచి 7 సభ్యులు ఉండనున్నారు. గతంలో బీఆర్ఎస్ నుంచి ఇద్దరు కార్పొరేటర్లు నామినేషన్ వేయగా, అధిష్టానం ఆదేశంతో నామినేషన్లు విత్ డ్రా చేసుకున్నారు. గత పదేళ్లుగా స్టాండింగ్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం అవుతూ వస్తున్నాయి. అలాగే గత పదేళ్లలో తొలిసారి కాంగ్రెస్ కార్పొరేటర్లు స్టాండింగ్ కమిటీలో చోటు దక్కించు కున్నారు. ÷రీగా.. జీహెచ్ఎంసీలో మొత్తం 150 మంది కార్పొరేటర్లు ఉంటే అందులో 15 మంది స్టాండింగ్ కమిటీ సభ్యులను ప్రతీ ఏడాది ఎన్నుకోవడం జరుగుతుంది. జీహెచ్ఎంసీలో పాలనాపరంగా, కొత్త ప్రాజెక్ట్‌లకు సంబంధించి ఎలాంటి నిర్ణయం తీసుకోవాలని అనుకున్నా మేయర్, డిప్యూటీ మేయర్ అనంతరం ఈ 15 మంది స్టాండింగ్ కమిటీ సభ్యులు ఎంతో కీలకం. గడిచిన పదేళ్ల వ్యవధిలో ఇప్పటి వరకు జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికలు జరగలేదు. ప్రతీసారి కూడా ఎన్నికలు ఏకగ్రీవంగా జరుగుతూనే ఉంది. ఈ సారి కూడా సంఖ్యాబలం లేకపోవడంతో బీఆర్ఎస్ కార్పొరేటర్లు తప్పుకోవడంతో స్టాండింగ్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం అయ్యింది.

# ఏపీ జల దోపిడీకి హారతులు పట్టిన కేసీఆర్

మొదటి పేజీ తరువాయి...





మాఫీ చేశామని చెప్పారు. పరిశ్రమలు ,ప్రాజెక్టులు రాకుండా బీఆర్ఎస్,బీజేపీ అడ్డుకుంటుందని మండిపడ్డారు. తాను అధికారంలోకి వచ్చిన తర్వాత మక్తల్, నారాయణపేట్ ,కొడంగల్ ప్రాజెక్టులను మొదలు పెట్టానన్నారు. కేసీఆర్ గట్టిగా కొడతానంటున్నావు. గట్టిగా కొట్టడానికి అది ఫుల్లా.. ఆఫా.. కొట్టాలనుకుంటే ముందుగా మీ బిడ్డను ,కొడుకును, అల్లుడిని కొట్టు. మమ్మల్ని కొడితే మా కార్యకర్తలు ఊరుకుంటారా? ఇచ్చిన హామీలను ఐదేళ్లలో పూర్తి చేసే బాధ్యత నాదే అని రేవంత్ అన్నారు. గత పాలకులు పాలమూరు జిల్లాను పట్టించుకోలేదని సీఎం రేవంత్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. నారాయణపేటలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. పదేళ్ల పాటు ఏగ్రామంలో పేదలకు ప్రభుత్వ ఇళ్లు దక్కలేదు. ఇప్పుడు ప్రజా ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను కేటాయించింది. పదేళ్లు సీఎంగా ఉన్న కేసీఆర్ పాలమూరు ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదు. అంతకు ముందు ఎంపీగా గెలిపిస్తే, ఏ నాడూ పాలమూరు గురించి పార్లమెంట్‌లో ప్రస్తావించలేదు. తెలంగాణ సాధించుకున్న తర్వాత కూడా ఈ జిల్లాకు న్యాయం జరగలేదు. గతంలో కొందరు సీఎంలు పాలమూరు పేరు చెప్పి రాజకీయం చేశారు కానీ, జిల్లాకు చేసిందేమీ లేదు. భీమ, నెటెంపాడు, కోయిల్‌సాగర్, సంగంబండం, కల్వకుర్తి ప్రాజెక్టుల పదేళ్లలో ఎందుకు పూర్తి చేయలేదు. పదేళ్లలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేసి ఉ ంటే ఇవాళ చంద్రబాబుతో పంచాయితీ ఉండేది కాదు. వైఎస్ఆర్, జగన్ పోతిరెడ్డిపాడు ద్వారా కృష్ణా నీళ్లు రాయలసీమకు తరలించుకుపోతుంటే కేసీఆర్ నోరెత్తలేదు. నా మీద పగతో మక్తల్, నారాయణపేట-కొడంగల్ ప్రాజెక్టును పక్కన పడేశారు.

ప్రజా పాలన సరిగా లేదని విమర్శలు చేస్తున్నారు. పదేళ్లు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నారు, 12 ఏళ్ల నుంచి మోదీ ప్రధానిగా ఉన్నారు, 12 నెలలుగా కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం అధికారంలో ఉంది. ప్రతిపక్ష నేతగా కేసీఆర్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రిగా కిషన్‌రెడ్డి చర్చకు వస్తే ముఖ్యమంత్రిగా నేను సిద్ధం. గత పదేళ్ల పాలనపై చర్చిద్దాం. చర్చలో ఓడితే ముక్కు నేలకు రాస్తా. పదేళ్లలో ఏమీ చేయని వాళ్లు ఏడాదిలోనే కాంగ్రెస్ ఏమీ చేయలేదని అంటున్నారు. పాలమూరు జిల్లాలో ప్రాజెక్టులు, పరిశ్రమలను అడ్డుకోవాలని కుట్రలు చేస్తున్నారు. మోసగాళ్ల మాటలు విని భూసేకరణను అడ్డుకోవద్దు. భూమి కోల్పోయిన వారికి మంచి పరిహారం ఇచ్చి న్యాయం చేసే బాధ్యత నాదని సీఎం అన్నారు. ఇకపోతే ఉమ్మడి పాలమూరు జిల్లా అభివృద్ధి కోసం ఎన్ని వేల కోట్లయినా ఖర్చుచేస్తానన్నారు. నారాయణపేట జిల్లా అప్పకపల్లిలో మెడికల్ కాలేజీ,హాస్టల్ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన రేవంత్.70 ఏండ్ల తర్వాత మహబూబ్ నగర్ జిల్లా వ్యక్తికి సీఎం అయ్యే అవకాశం వచ్చింది. జిల్లా అభివృద్ధి కోసం చేయాల్సినవన్నీ చేస్తా. నా జిల్లా అభివృద్ధి కోసం ఎన్నివేల కోట్ల రూపాయల్కెనా రాష్ట్ర బడ్జెట్లో కేటాయించి జిల్లా ప్రజల రుణం తీర్చుకుంటా. ఇక్కడి మెడికల్ కాలేజీకి చిట్టెం నర్సిరెడ్డి పేరు పెట్టాలని అదేశిస్తున్నా అని రేవంత్ అన్నారు. ఇక్కడి ఎమ్మెల్యే పర్ణికా ఓ డాక్టర్ కావడం ఇక్కడి మెడికోల అదృష్టమన్నారు. మీ అవసరాలు ఎంఎల్ఏ కు చెప్పాల్సిన పనిలేదు. ఈ వృత్తి ఓ మానవీయ దృక్పథంతో చేయాల్సిన పని. ఇక్కడి పారా మెడికల్ సిబ్బందికి మిడిల్ ఈస్ట్ లో చాలా డిమాండ్ ఉంది. ఆ కోవలో కూడా మీ ఉపాధి కోసం ప్రభుత్వం ఆలోచిస్తుంది. జీవితంలో ఇది చాలా కీలక సమయం. మీరు వినియోగించుకుని చదువులో రాణించాలి. పేదలకు నాణ్యమైన వైద్యంఅందాలి. మారుమూల గ్రామాల పేదలకు వైద్య సేవలందిస్తాం. టీచింగ్,నాన్ టీచింగ్ స్టాఫ్ లేకుండా గొప్ప డాక్టర్లు కాలేరు. అద్దాల మేడలు అభివృద్ధి కాదని అంబేద్కర్ చెప్పారు. మెడికల్ కాలేజీలకు నిధుల లోటు రానివ్వం అని రేవంత్ అన్నారు.

# ఏపీ మిర్చికి అంతర్జాతీయ మార్కెట్ కల్పించాలి

మొదటి పేజీ తరువాయి...

మంత్రి అచ్చెన్నాయుడు, అధికారులు సమావేశంలో పాల్గొన్నారని తెలిపారు. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ ద్వారా రైతులను ఆదుకునే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. మిర్చి ఉత్పత్తి వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వం లెక్కిస్తే రూ. 11,600 వచ్చిందని.. అంతకంటే ఎక్కువ మొత్తంలో రైతులకు అందేలా చర్యలు తీసుకుంటు న్నారని వెల్లడించారు. గతంలో మాదిరిగా ఇప్పుడు మిర్చి ఎగుమతులు జరగడం లేదన్నారు. మిర్చి ఎగుమతులు పెంచడం గురించి కూడా ఇవాళ్టి సమావేశంలో చర్చించామన్నారు. రాష్ట్రంలో మిర్చి రైతులు, ఎగుమతిదారులతో సదస్సు పెట్టాలని నిర్ణయించామని తెలిపారు. సదస్సు ద్వారా వచ్చిన సలహాలు, సూచనల ఆధారంగా మిర్చి ఎగుమతులు పెంచడంపై దృష్టి పెడతామన్నారు. మిర్చి రైతుల ఆదాయం ఎలా పెంచాలన్నదే అందరం ఆలోచిస్తున్నామని చెప్పారు. చంద్రబాబు నాయుడు నేరుగా ఈ అంశాన్ని కేంద్రం దృష్టికి తెచ్చారన్నారు. రైతుల కష్టం తెలిసిన వ్యక్తి కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అని, ఢిల్లీలో లేనప్పటికీ మధ్యప్రదేశ్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఏపీ సీఎంతో మాట్లాడారని తెలిపారు. శు క్రవారం డిల్లీ వచ్చిన వెంటనే అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి చర్చించారన్నారు. మార్కెట్ రేటుకు, రైతుల పెట్టుబడి వ్యయానికి మధ్య ఉ న్న గ్యాప్‌ను కేంద్రం నుంచి నిధులు తెచ్చి ఆదుకోవాలని చూస్తున్నామన్నారు. ఉత్పత్తి వ్యయాన్ని రూ. 11,600 కంటే ఎక్కువగా నిర్ణయించాలని ఐసీఏఆర్‌ను కోరినట్లు చెప్పారు. మిర్చి ఎక్స్‌పోర్ట్స్ గతంలో జరిగినట్టు ఇప్పుడు జరగడం లేదని అన్నారు. మిర్చి పంట సేకరణను అత్యవసరంగా చేయిస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. మార్కెట్ ఇంటర్వెన్షన్స్ స్కీం కింద 75 వరకు పొడిగిస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారన్నారు. ఏపీలో మిర్చికి మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ కింద క్వింటాల్‌కు 11,600 లేదా ఉత్పత్తి వ్యయం జోడించి రూ.12 వేలపైచిలుకు ధరను అందించాలని అడిగామన్నారు. ధర విషయంలో ఐసీఏఆర్ అధికారులకు కేంద్రమంత్రి ఆదేశాలిచ్చారని, ఎగుమతులను స్థిరీకరించే అంశంపైన సమావేశంలో చర్చకు వచ్చిందన్నారు. ఎగుమతుల సమస్యను పరిష్కరించడానికి ఎగుమతి దారులతో సమావేశం కావాలని నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. మిర్చి రైతుల విషయంలో వీల్కెనంత త్వరగా కేంద్రం నిర్ణయం తీసుకోవాలని కోరామని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

# మహిళా సంఘాల సభ్యులకు డ్రెస్ కోడ్

**నారాయణపేట ఫిబ్రవరి 21( నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లాలోని సింగారం ఎక్స్ రోడ్డు వద్ద రూ. 1.30 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకులు శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కోటి మంది మహిళలను కోటీశ్వరుడు చేయాలనే లక్ష్యంతో పెట్రోల్ బంకును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి జిల్లాకు ఒక పెట్రోలు బంకు ఏర్పాటు చేసేందుకు అవసరమైన ప్రభుత్వ స్థలాలను కేటాయిస్తామన్నారు. మహిళలు తమ కాళ్ళపై నిలబడితే వారి కుటుంబంలోని పదిమందికి సహకరించే విధంగా ఉంటారని, వచ్చిన ఆదాయాన్ని దుర్వినియోగం చేయకుండా తమ పిల్లల భవిష్యత్తుకు ఖర్చు చేస్తారని తెలిపారు. మహిళల అభివృద్ధి ద్వారా వారి కుటుంబం గౌరవంగా బతకడానికి ఉపయోగపడుతుందన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పట్టణ గ్రామీణ ప్రాంతాలు తేడా లేకుండా తెలంగాణ మహిళల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాలలో సహకారము అందిస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీలతో వ్యాపారాలు నిర్వహించుకునేందుకు బ్యాంకు రుణాలను విరివిగా అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 60 లక్షల మంది మహిళలు చేరినారని, రాబోవు రోజులలో కోటి మంది మహిళలను సంఘాలలో చేర్చే విధంగా మహిళా సంఘం అధ్యక్షులు కృషి చేయాలని కోరారు. ఐకెపి ద్వారా మహిళలకు పెట్రోల్ బంకులు, 600 ఆర్టీసీ బస్సుల యజమానులుగా తయారు చేయడం జరిగిందన్నారు. దేశంలో మొదటిసారిగా సోలార్ పార్కుల ద్వారా 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేసి మహిళలు వ్యాపారం చేసుకుని అభివృద్ధి చెందే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. మహిళా సంఘాల సభ్యులకు ఒకే డ్రెస్ కోడ్ అమలు చేసే విధంగా వెయ్యి కోట్ల రూపాయలతో నాణ్యమైన రెండు జతల చీరలు అందించనున్నట్లు ముఖ్యమంత్రి తెలియజేశారు. హైదరాబాదులోని శిల్పారామం లో మహిళా సంఘాల సభ్యులు రూపొందించిన ఉత్పత్తులను కార్పొరేట్ స్థాయిలో మార్కెటింగ్ చేసుకునే విధంగా మూడు ఎకరాల స్థలంలో వెయ్యి కోట్ల రూపాయలతో ఆకర్షణీయమైన మార్కెట్ ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర్ రాజనర్సింహ సీతక్క, జూపల్లి కృష్ణారావు,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ, స్థానిక శాసనసభ్యులు పర్ణిక రెడ్డి, అచ్చంపేట శాసనసభ్యులు వంశీకృష్ణ, శాసనసభ్యులు వాకిటి శ్రీహరి, వీర్లపల్లి శంకర్, చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి, సర్ఫ్ సీఈఓ దివ్య దేవరాజన్, జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కలవరం కలిగిస్తున్న జీబీఎస్ వ్యాధి

## కర్నూలులో మరో కేసు నమోదు

## అప్రమత్తం అయిన వైద్యాధికారులు



**అమరావతి ఫిబ్రవరి 21(నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో జిబిఎస్ వ్యాధి కలవరం సృష్టిస్తోంది. ఇప్పటి వరకు జీబీఎస్ కేసులతో ముగ్గురు మృతి చెందారు. ప్రస్తుతం కర్నూలులో మరో కేసు నమోదవడం ఆందోళన కలి గిస్తోంది. మరణాలు, కేసులు పెరుగుతుండడంతో ఆందోళన పెరుగుతోంది. మహారాష్ట్ర, తెలంగాణలో విజృంభించిన జీబీఎస్ వ్యాధి ఇప్పుడు ఏపీలో చాప కింద నీరులా వ్యాపిస్తోంది. కేసులు క్రమక్రమంగా పెరుగుతుండడంతో ఆందోళన నెలకొంది. మరోవైపు ప్రభుత్వం కూడా గట్టి చర్యలు చేపట్టింది. ఇంకోవైపు గుంటూరు జీజీహెచ్‌లో నలుగురు చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు జీజీహెచ్‌లో ఇద్దరు మృతి చెందారు. అంతకుముందు ప్రకాశం జిల్లా అలసందలపల్లికి చెందిన కమలమ్మ జీబీఎస్‌తో గుంటూరు సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందింది. దీంతో మొత్తంగా ఏపీలో ఇప్పటి వరకు మూడు మరణాలు నమోదయ్యాయి. అయితే ప్రజలు ఆందోళన చెందవద్దని అధికారులు, వైద్యులు చెబుతున్నా, కేసులు నమోదుకావడం, మరణాలు ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నా యి. ప్రస్తుతం కర్నూలు జిల్లా వాసులను ఈ కొత్త వైరస్ వణికిస్తోంది. మొన్నటి వరకు మహారాష్ట్ర, తెలంగాణల్లో కలకలం రేపిన గులియన్ బారే సింద్రోమ్ (జీబీఎస్) ప్రస్తుతం రాష్ట్రంలో కూడా చాపకింద నీరులా వ్యాపించింది. జీబీఎస్ లక్షణాలతో 44 ఏళ్ల మహిళ కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చేరింది. ఆరు రోజుల క్రితం తీవ్ర జ్వరం, కాళ్ల నొప్పులతో బాధపడుతూ అడ్మిట్ అయింది. రోగికి పరీక్షలు నిర్వహించగా జీబీఎస్ వ్యాధి ఉన్నట్లు నిర్ధారణ కావడంతో మహిళను ఏఎంసీ వార్డులో ఉంచి వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఈ కేసుతో కర్నూలు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు అప్రమత్తమయ్యారు. జీబీఎస్ వ్యాధి నివారణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాధి కలుషిత ఆహారం వల్ల సోకుతుందని, ముఖ్యంగా పిల్లలు, వృద్ధులపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. జీజీహెచ్‌లో చికిత్సకు అవసరమైన ఇమ్యూనోగ్లోబిన్ ఇంజెక్షన్లు అందుబాటులో ఉన్నాయన్నారు. గులియన్‌బారే సింద్రోమ్‌కు నోడల్ ఆఫీసర్‌గా మెడిసిన్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డమం శ్రీనివాసులును నియమించారు. ఈ సమావేశంలో సీఎస్ఆర్ఎంవో బి.వెంకటేశ్వర్లు, న్యూరాలజి హెచ్‌ఓడీ సి.శ్రీనివాసులు, మెడిసిన్ హెచ్‌ఓడీ ఇక్బాల్ హుశేన్, పీడియాట్రిక్ అసోసియేట్ ప్రొఫెసర్ రవీంద్రనాథ్ రెడ్డి, అడ్మినిస్ట్రేటర్లు శివబాల, కిరణ్ కుమార్ పాల్గొన్నారు. ఎలాంటి విపత్కర పరిస్థితుల్కెనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని కర్నూలు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు అన్నారు. జీబీఎస్ వ్యాధి నివారణ కోసం అన్ని ఏర్పాట్లు చేశామని, ఇమ్యూనోగ్లోబిన్ ఇంజెక్షన్లు మందులు అందుబాటులో ఉంచామని, ప్రత్యేకంగా వైద్యులతో నోడల్ కమిటీని ఏర్పాటు చేశామన్నారు. ఇది అంటువ్యాధి కాదని, ప్రజలు ఈ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని అయన అన్నారు.



# హెూటల్ తాజ్ బంజారా సీజ్

## పన్ను కట్టనందుకు జిహెచ్ఎంసి షాక్

**హైదరాబాద్ ఫిబ్రవరి 21(నిఘా న్యూస్):** హైదరాబాద్ సిటీలో ఫేమస్ అయిన తాజ్ బంజారా హెూటల్‌కు జీహెచ్ఎంసీ అధికారుల షాక్ ఇచ్చారు. హైదరాబాద్ బంజారాహిల్స్ తాజ్ బంజారా హెూటల్‌ను జీహెచ్ఎంసీ అధికారులు సీజ్ చేశారు. గత రెండేళ్లుగా పన్ను చెల్లించకపోవడంతో ఈ మేరకు అధికారులు సీజ్ చేశారు. పన్ను చెల్లించాలని పలు మార్లు నోటీసులు ఇచ్చినా హెూటల్ యాజమాన్యం స్పందించలేదు. దీంతో అధికారులు హెూటల్‌ను సీజ్ చేశారు. మొత్తం రూ. కోటి 47 లక్షల టాక్స్ పెండింగ్ ఉందని, పన్ను చెల్లించాలని జీహెచ్ఎంసీ అధికారులు ఐదు సార్లు నోటీసులు ఇచ్చిన హెూటల్ యాజమాన్యం స్పందించక పోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. గడిచిన రెండు సంవత్సరాలుగా హెూటల్ నిర్వాహకులు జీహెచ్ఎంసీకి పన్ను బకాయలు చెల్లించలేదు. దీనిపై పలుమార్లు నోటీసులు ఇచ్చారు. అయినా హెూటల్ నిర్వాహకుల నుంచి ఎలాంటి స్పందన రాలేదు. పరిస్థితి గమనించిన జీహెచ్ఎంసీ అధికారులు శుక్రవారం ఉదయం హెూటల్‌ను సీజ్ చేశారు. హైదరాబాద్ సిటీలో ఫేమస్ అయిన, నిత్యం బిజీగా ఉండే తాజ్ బంజారా హెూటల్‌కు సెలబ్రిటీలు ఎక్కువగా వస్తుంటారు. క్రికెటర్లు ఎప్పుడు వచ్చినా ఈ హెూటల్‌లో బస చేస్తుంటారు. అలాగే దేశంలోని కీలక రాజకీయనేతలు హైదరాబాద్ వచ్చినప్పుడు ఇక్కడే స్టే చేస్తారు. పార్టీ సమావేశాలకు అనుకూలంగా ఉండడంతో ఎక్కువ మంది ఈ హెూటల్ వైపు మొగ్గుచూపుతారు. అటాంటి హెూటల్ సీజ్ కావడం గమనార్హం.

# బీజేపీకి బీ టీమ్‌లా మారిన కాంగ్రెస్

మొదటి పేజీ తరువాయి...

నిరుత్సాహానికి గురిచేసినట్లు ఇటీవల రాహుల్ గాంధీ పేర్కొ న్నారు. బెహన్‌జీ తమతో కలిసి పనిచేస్తే, బీజేపీ నెగ్గేది కాదన్నారు. రాహుల్ చేసిన ఆరోపణలకు ఇవాళ మాయావతి కౌంటర్ ఇచ్చారు. తన ఎక్స్ అకౌంట్‌లో ఆమె పోస్టు అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి బీ టీమ్‌లా కాంగ్రెస్ పనిచేసిందన్న విషయం అందరికీ తెలుసు అని, దాని వల్లే బీజేపీ అధికారంలోకి వచ్చినట్లు ఆమె ఆ పోస్టులో పేర్కొన్నారు. అందుకే కాంగ్రెస్ పార్టీ దారుణమైన పరిస్థితిలో ఉ ందని, కనీసం ఆ పార్టీ అభ్యర్థులకు చాలా చోట్ల డిపాజిట్ కూడా దక్కలేదని ఆమె తెలిపారు. ఇతరుల పట్ల వేలు పెట్టి చూపే ముందు, తన స్వంత వ్యవహారాల గురించి సమీక్ష చేసుకోవాలని కాంగ్రెస్ నేతకు మాయావతి సూచన చేశారు. ఢిల్లీలో ఏర్పడిన బీజేపీ సర్కారుకు ఎన్నికల వాగ్దానాలను అమలు చేయడం పెను సవాల్‌గా మారనున్నట్లు మాయావతి ఆరోపించారు.

# రెండు కేసులూ కొట్టేయండి

మొదటి పేజీ తరువాయి...

కోరారు. సీఎం రేవంత్‌ను అవమానించారంటూ కాంగ్రెస్ కార్యకర్త ఫిర్యాదుతో బంజారాహిల్స్ లో కేసు నమోద్కెంది. బిల్డర్లు, కాంట్రాక్టర్ల వద్ద సీఎం రూ.2,500 కోట్లు తీసుకున్నట్లు కేటీఆర్ ఆరోపణలు చేశారంటూ కాంగ్రెస్ కార్యకర్త బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎన్నికల ప్రచారంలో బాణసంచా కాల్చినందుకు ముషీరాబాద్ పీఎస్‌లో కేటీఆర్, ఆ పార్టీ ఎమ్మెల్యే ముఠాగోపాల్‌పై పోలీసులు మరో కేసు నమోదు చేశారు. ఈ రెండు కేసులను కొట్టివేయాలని కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. ఎలాంటి కారణాలు లేకుండా పోలీసులు కేసులు నమోదు చేశారని పిటిషన్‌లో ఆయన పేర్కొన్నారు. సీఎంను దురుద్దేశ పూర్వకంగా అవమానించలేదని, తన వ్యాఖ్యలతో శాంతిభద్రతలకు ఎలాంటి భంగం వాటిల్లలేదన్నారు. ఈ పిటిషన్లపై తదుపరి విచారణను హైకోర్టు మార్చి 18కి వాయిదా వేసింది.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం




**చిలుకానగర్, ఫిబ్రవరి 21(నిఘా న్యూస్):** సమ్మర్ యాక్షన్ ప్లాన్ పనుల నేపథ్యంలో ఈ నెల 22వ తేదీ శనివారం సాయి నగర్ సబ్ స్టేషన్ పరిధిలోని ఆర్ ఎన్ ఎస్ కాలనీ ఫీడర్ పరిధిలోని సాయి నగర్, ఆర్ఎన్ఎస్ కాలనీ, ఆర్ఎన్ఎస్ రాయల్ మెడోస్, ఆర్ఎన్ఎస్ డ్రీమ్ హెూమ్స్, అమ్మసాని వెంకటరెడ్డి కాలనీ, పద్మావతి కాలనీలలో ఉదయం 10 గంటల నుండి ఒంటి గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు చిలుకా నగర్ విద్యుత్ శాఖ ఏఈ వినయ్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.అలాగే మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఐదు గంటల వరకు దేవేందర్ నగర్ పరిధిలో గల దేవేందర్ నగర్, అంబేద్కర్ నగర్, గౌతమి నగర్, రాజీవ్ నగర్, జ్యోతి నగర్, వీరారెడ్డి కాలనీ,ఇందిరా నగర్ లలో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ వివరించారు. విద్యుత్ వినియోగదారులు వ్యాపారస్తులు తమ సిబ్బందితో సహకరించాలని ఏఈ విజ్ఞప్తి చేశారు.

## అంగన్వాడీ కేంద్రంలో మాతృభాష దినోత్సవం



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 21(నిఘా న్యూస్):** నవ యువ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో మైలర్దేవపల్లి డివిజన్,బాబుల్ రెడ్డి నగర్ అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భరత మాత చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాతృభాష ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి ఈ అంశంపై ప్రసంగిస్తూ,మాతృభాష మన సంస్కృతికి నాంది అని,దాని పరిరక్షణ మన బాధ్యతగా పేర్కొన్నారు. అలాగే చిన్నారులకు ప్రాథమిక స్థాయిల మాతృభాషలోనే విద్యాబోధన అందించాలనే సందేశాన్ని అందించారు. క్లబ్ ఉపాధ్యక్షులు రమేష్ రెడ్డి మాట్లాడుతూ మాతృభాష మన సంస్కృతి,మన భవిష్యత్ తరాలకు వారసత్వంగా అందించాల్సిన ముఖ్యమైన సంపద అన్నారు. అందుకే, ప్రతి ఒక్కరూ తమ భాషను ప్రేమించి, దానిని అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి, ఉపాధ్యక్షులు రమేష్,వాడిగాచర్ల మల్లేష్,అంగన్వాడీ టీచర్ అనిత విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ డిప్యూటీ మేయర్‌ను కలసిన శాంతినగర్ కాలనీ వాసులు



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 21 (నిఘా న్యూస్):** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ శాంతినగర్ లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డిని తన నివాసంలో కలిసి విన్నవించిన శాంతినగర్ కాలనీ వాసులు. సానుకూలంగా స్పందించిన మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి కాలనీలో నెలకొన్న అన్ని సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని కాలని వాసులకు హామీఇచ్చారు.

## డిగ్రీ కళాశాలలో ఫుడ్ ఫెస్టివల్

### హాజరైన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**శంషాబాద్, ఫిబ్రవరి 21(నిఘా న్యూస్):** ఆహా ఏమి రుచి అనరా మైమరచి అనే సినిమా పాటను మైమరిపించేలా పలు రకాల వంటకాలను తయారు చేసిన శంషాబాద్ డిగ్రీ కళాశాల విద్యార్థులు. ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ రకాల ఆధునిక సాంప్రదాయ వంటకాలను తయారు చేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొని విద్యార్థులు తయారు చేసిన వంటకాలను విక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపేందుకు ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహించాలని అన్నారు. నేటి యువత జంక్ ఫుడ్ లతో పోషకాలు ఉన్న వంటకాలను, సాంప్రదాయ వంటకాలను,మరచి పోతున్న తరుణంలో ఇలాంటి ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు కళాశాల బోధన నేతలు విద్యార్థులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలి

### రాష్ట్ర ప్రభుత్వమే ట్రెజరీ ద్వారా వేతనాలు ఇవ్వాలి

### మున్సిపల్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యేసు రత్నం

**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 21(నిఘా న్యూస్):** పారిశుద్ధ్య కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వమే ట్రెజరీ ద్వారా వేతనాలు ఇవ్వాలని మున్సిపల్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యేసు.రత్నం డిమాండ్ చేశారు. సర్కిల్ పరిధి బుద్వేల్ ఏ.ఆర్.దేవరాజ్ భవన్ కార్యాలయంలో శుక్రవారం తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రంగారెడ్డి జిల్లా మున్సిపల్ కార్మికుల ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని మున్సిపల్ సంఘం జిల్లా నాయకులు మద్దిలేటి అధ్యక్షత వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ సంఘం ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కె.యేసు రత్నం హాజరయ్యారు. యేసు రత్నం మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ కార్మికులకు జీతాలు పెంచక ఆరు సంవత్సరాలు అవుతుందని వాపోయారు. బిఆర్ఎస్ ప్రభుత్వం కార్మికులను పట్టించుకోకపోవడంతో ఎఐటియుసి ఆధ్వర్యంలో గత ప్రభుత్వాన్ని గద్దె దించి కాంగ్రెస్ పార్టీ కి కార్మికులు అధికారం కట్టబెట్టడం జరిగిందని అన్నారు. రేవంత్ సర్కార్ ప్రజా పాలన ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకుంటుంది తప్ప మున్సిపల్ కార్మికులను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. మున్సిపల్ కార్మికులకు 26 వేల రూపాయలు వేతనాలు చెల్లించాలని, అలాగే కార్మికులందరిని పర్మనెంట్ చేయాలనీ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పిఆర్సి అమలు చేయకపోతే ఇంటీరియర్ రిలీఫ్ 4 వేలు ఇవ్వాలని మున్సిపల్ రాష్ట్ర మున్సిపల్ సంఘం డిమాండ్ చేస్తుందన్నారు. కార్మికులపై పని భారాన్ని తగ్గించాలన్నారు. కార్మికులకు కనీస వేతనాలు పెంచకుంటే డిసెంబర్ నెలలో పోరాటాలు ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మున్సిపల్ సంఘం ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి,మున్సిపల్ సంఘం నాయకులు రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు పుస్తకాల నర్సింగ్ రావు, ఇన్సాఫ్ జిల్లా కార్యదర్శి ఎం.ఏ.రియాజ్, రాజేంద్రనగర్ మండల కార్యదర్శి టి.ఆనంద్,అండాలు, లక్ష్మి,శాంతమ్మ సబిత తదితరులు పాల్గొన్నారు.



## చిలుకా నగర్ అభివృద్ధికి ఆరు కోట్ల నిధులు

### చిలుకానగర్ కార్పొరేటర్ బనాల గీత




**చిలుకానగర్, ఫిబ్రవరి 21(నిఘా న్యూస్):** చిల్కానగర్ డివిజన్ కు మరోసారి భారీగా నిధులు మంజూరయ్యాయి. ఈసారి ఒకటో రెండో కోట్లు కాదు ఏకంగా 6 కోట్ల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. చిల్కానగర్ చౌరస్తా వివేకానంద విగ్రహం నుండి కావేరి నగర్ కల్వర్టు వరకు స్ట్రాం వాటర్ డ్రైన్ పైప్ లైన్ కోసం ఆరు కోట్ల రూపాయల నిధులు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి స్టాండింగ్ కమిటీలో ప్రత్యేక చొరవ తీసుకొని నిధులు మంజూరు చేయించారు. చిల్కానగర్ డివిజన్ ప్రధాన రహదారి వివేకానంద స్టాచ్యూ నుండి కావేరి నగర్ కల్వర్టు వరకు స్ట్రాం వాటర్ డ్రైన్ పైప్ లైన్ బాగా దెబ్బతిన్నదని నూతన స్ట్రాంగ్ వాటర్ డ్రైన్ ఏర్పాటు చేయాలని చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత, ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డిని కోరిన వెంటనే ఎమ్మెల్యే మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తో చిల్కానగర్ డివిజన్ కి స్ట్రాం వాటర్ పైప్ లైన్ కోసం నిధులు శాంక్షన్ చేయాల్సిందిగా కోరడం జరిగింది. వెంటనే స్పందించిన జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీలో చిల్కానగర్ డివిజన్ ప్రధాన రహదారి స్ట్రామ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్ కోసం ఆరు కోట్ల రూపాయలు శాంక్షన్ చేయడం జరిగింది. అనంతరం మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ కార్పొరేటర్ గీత అనునిత్యం ప్రజలలో ఉంటూ ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తున్నారని వారు పెట్టిన ప్రతిపాదనను వెంటనే సాంక్షన్ చేశారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మేయర్ గద్వాల్ విజయలక్ష్మికి కార్పొరేటర్ గీత ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి గతంలో వైకుంఠ ధామం కోసం మూడు కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేశారని ఈసారి 6 కోట్ల రూపాయలు చిల్కానగర్ డివిజన్ కి శాంక్షన్ చేసినందుకు వారికి చిల్కానగర్ డివిజన్ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.

## తెలుగుతో అపార ఉపాధి అవకాశాలు

### డిగ్రీ కళాశాలలో మాతృభాషా దినోత్సవ వేడుకలు



**ఉప్పల్, ఫిబ్రవరి 21 (నిఘా న్యూస్):** ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కుమారి గాత్రిని మాతృభాష గొప్పదనంపై గీతాన్ని ఆలపించడంతో సభారంభం జరిగింది. ప్రిన్సిపాల్, డాక్టర్ కె.విజయ్ కుమార్ సభాధ్యక్షత వహించగా, తెలుగు సహాయాచార్యులు, జల్దా విశ్వనాథ్ కుమార్ సమన్వయం చేశారు. ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ మాట్లాడుతూ భాషా వైవిధ్య పరిరక్షణ మనందరి బాధ్యత అన్నారు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం నుండి తెలుగు సహ ఆచార్యులు డాక్టర్ పి విజయ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. "మాతృభాషతో ఉపాధి అవకాశాలు" అనే అంశంపై ఆయన ప్రసంగించారు. బోధన, పత్రికలు, ప్రసార రంగం, సృజన రంగం, అనువాదం, ప్రచారం, ప్రజా సంబంధాలు, ప్రభుత్వపాలన, వ్యాపార, దౌత్య, పర్యాటక రంగాలలో భాషా నైపుణ్యాలు గల వారికి విస్తృత ఉపాధి అవకాశాలు కలవని పేర్కొన్నారు. నివేదికా రచన, వ్యాసరచన, లేఖా రచన, గీత,కవిత్వ రచన, అంతర్జాల బ్లాగుల రచన చేయగలవారికి అనేక అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. తెలుగు సహాయాచార్యులు జల్దా విశ్వనాథ్ కుమార్ మాట్లాడుతూ భాష మన వ్యక్తిత్వానికి చిరునామా అనీ, భాష మన సాంస్కృతిక వాహిక అనీ బహుభాషల అధ్యయనంతోనే భవిష్యత్తు అన్నారు. ఆంగ్ల సహ ఆచార్యులు డా.జి.తిరుపతయ్య మాట్లాడుతూ భాష మన అస్తిత్వ పత్రీక అనీ, భాష కోసం జరిపిన ఆత్మగౌరవ పోరాటాలను చరిత్ర మరవదన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవిప్రసాద్, డా. సిహెచ్ సత్యనారాయణ, డా.ఎన్ రాజశ్రీ, డా.ఎస్ యమున, డా.వి.చంద్రకళ, మమత తదితరులు హాజరుకాగా, తెలుగు అధ్యాపకులు పి.ధనలక్ష్మి వందన సమర్పణ చేశారు.

## ఉప్పల్ డివిజన్ కు భారీగా నిధులు

- రూ.1.95కోట్లతో నాలాకు రిటర్నింగ్ వాల్ ఏర్పాటు
- రూ.1.55 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణం
- కాలనీల వాసులకు ప్రొసీడింగ్స్ అందజేసిన రజిత రెడ్డి



ఉప్పల్, ఫిబ్రవరి 21 (నిఘా న్యూస్): ఉప్పల్ డివిజన్ కు మరో సారి భారీగా నిధులను రాబట్టినట్టుగా కార్పొరేటర్ రజితా రెడ్డి పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ లోనే ఉప్పల్ డివిజన్ ను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్టుగా చెప్పారు. ఉప్పల్ డివిజన్ లోని శేషసాయి నగర్, మల్లిఖార్జున నగర్ కాలనీల గుండా నల్ల చెరువుకు వెళ్లె నాలాకు రిటర్నింగ్ వాల్ లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. దీంతో ఇక్కడి కాలనీలకు నాలా రిటర్నింగ్ వాల్ నిర్మాణం కోసం రూ.1.95 కోట్ల నిధులను మంజూరు చేయించి శుక్రవారం రెండు కాలనీల అసోసియేషన్ ప్రతినిధులకు నిధుల మంజూరు పత్రాలను రజితా రెడ్డి అందచేశారు. డివిజన్ లోని శేషసాయి నగర్ ,మల్లికార్జున్ నగర్ కాలనీలలో సీసీ రోడ్లలకు రూ.1.55 కోట్ల నిధులు మంజూరు చేయించారు. ఈ పత్రాలను మల్లికార్జున్ నగర్, శేషసాయి నగర్ కాలనీ వాసులకు అందచేశారు. కార్యక్రమంలో నర్సయ్య సత్తి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ,బీమా నాయక్ అంబటీ ప్రభాకర్ సురేష్ ,ఆనంద్ ప్రభు సల్ల ప్రభాకర్ రెడ్డి గాలయ్య ,ఓబుల్ రెడ్డి గోపి నాయక్ నాగేశ్వర్ రావు ,దీపక్ శ్రీనివాస్ విజయ్ పాల్గొన్నారు.

## రామంతపూర్‌లో బీసీ గణనపై అవగాహన

### హాజరైన బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్




**రామంతపూర్, ఫిబ్రవరి 21(నిఘా న్యూస్):** ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ ఆధ్వర్యంలో బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ చేపట్టినటువంటి కుల గణన పై అవగాహన కార్యక్రమం శుక్రవారం కామాక్షి పురం,వెంకటరెడ్డి నగర్, వాసవి నగర్ 8వ డివిజన్ రామంతపూర్ కాలనీలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ హాజరై ఇంటింటికి వెళ్లి కుల గణనపై ప్రజలను అడిగి వివరాలను తెలుసుకొని మాట్లాడారు. ప్రభుత్వం రెండోసారి ఈనెల 16వ తేదీ నుండి 26 తేదీ వరకు కొనసాగుతుందని వివరించారు. సర్వేలో పాల్గొనని వారు 040-21111111 టోల్ ఫ్రీ కి ఫోన్ చేస్తే మీ ఇంటికి వచ్చి మీ కుటుంబ సభ్యుల వివరాలు సేకరిస్తారని వెల్లడించారు. ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ మాట్లాడుతూ కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ చేపట్టిన రేవంత్ రెడ్డి మాట ప్రకారం బీసీ కుల గణన 56.3శాతం సర్వే జరిగిందన్నారు. బీసీ లందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి కమిషనర్ ఆంజనేయులు, దమ్మిగారి కనకయ్య ముదిరాజ్, సీనియర్ కాంగ్రెస్ లీడర్స్ బిళ్ళకంటి యాదయ్య, శ్రీనివాస్ చారీ, కాలనీ అధ్యక్షులు మురళి ముదిరాజ్, రామారావు, చంద్రుడు, బాలయ్య, రాఘవేందర్, సీదులు, గడ్డం నరసింహ, రాజు అన, సంపత్, గంగదీర్,శ్రీరాములు, సోమయ్య,శివ,భాను, చోట, కంకయ్య, ప్రకేష్, లక్ష్మి, పావని మహిళా కాంగ్రెస్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## నీటి ఎద్దడి, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించండి

### జలమండలి ఎండీని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్, ఫిబ్రవరి 21(నిఘా న్యూస్):** జలమండలి ప్రధాన కార్యాలయంలో జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డిని శుక్రవారం కలిసి నియోజకవర్గంలో పరిష్కారించవలసిన డ్రైనేజీ వ్యవస్థ, వాటర్ వర్క్ పలు సమస్యలపై చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనుల కోసం నిధుల మంజూరి పై చర్చించడం చర్చించారు. ఈ సందర్భంగా ఎండి అశోక్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ అభివృద్ధి పనులకు అవసరమైన నిధులు కేటాయించి త్వరలోనే పనులు చేపడతామని సమస్యలపై సమస్యలను త్వరలోనే తీరుస్తామని హామీ ఇచ్చారు. అవసరమైన చోట డ్రైనేజీ వ్యవస్థను మారుస్తామని, నీటి సరఫరా వ్యవస్థను మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు చేపడతామని పేర్కొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, హౌసింగ్ బోర్డు కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు గంధం నాగేశ్వర్ రావు, భైరీ నవీన్ గౌడ్, నేమూరీ మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన సోనియా గాంధీ ఫేస్ -3 నూతన కార్యవర్గం



**ఉప్పల్, ఫిబ్రవరి 21(నిఘా న్యూస్):** ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద సోనియా గాంధీ ఫేస్ 3 నూతన కార్యవర్గం మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాలనీల అభివృద్ధికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు నేమూరి మహేష్ గౌడ్, నూతన అధ్యక్షులు నల్లోల కనకయ్య, కార్యదర్శి మాదాసు చంద్రం, కోశాధికారి చరక వెంకటేష్, ఉపాధ్యక్షులు ఆకుల సంతోష్, సంయుక్త కార్యదర్శి వి. లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు గొప్ప లక్ష్యాలను చేరుకోవాలి

### టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీనివాస్



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 21(నిఘా న్యూస్):** విద్యార్థులు ఎంత ఉన్నతంగా ఆలోచిస్తారో అంత గొప్ప లక్ష్యాలను చేరుకుంటారని టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీనివాస్ అన్నారు. రాజేంద్రనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన విద్యార్థుల ప్రేరణ సదస్సులో పాల్గొని ఆయన మాట్లాడారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని ప్రణాళికాబద్ధంగా చదువుతూ గొప్ప స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. పరీక్షల్లో మంచి ఫలితాలు వచ్చేలా ఉపాధ్యాయులు విద్యార్థులకు విలువైన సూచనలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఎస్ఓ నాయకులు రఘుముదిరాజ్ సుధాకర్ టిఎస్ఎస్ఓ రాజేంద్రనగర్ కమిటీ సభ్యులు ప్రిన్సిపల్ సుధారాణి వైస్ ప్రిన్సిపాల్ శ్యాంసుందర్ ఇతర ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు మహిళ మృతి



**ముస్తాబాద్, ఫిబ్రవరి 21(నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం ఆవునూర్ గ్రామానికి చెందిన చిన్ని అంజవ్వ రెడ్డి ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని మృతి. మరి కొన్ని రోజుల్లో తమ కూతురు పెండ్లి ఉండగా ఇంటి వద్ద ఉన్న చెత్తనంత ఒక్క దగ్గర చేర్చి కాలబెడుతుండగా ప్రమాదవశాత్తు మంటలు అంటుకొని శరీరం కాలిన గాయాలై చనిపోయిందని భర్త చిన్ని బాల్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించామని స్థానిక ఎస్సై గణేష్ తెలిపారు . మృతురాలికి ఇద్దరు కూతుర్లు ఉన్నారు.



## రేణుక ఎల్లమ్మకు రేవంత్ పట్టు వస్త్రాల సమర్పణ



**నారాయణపేట, ఫిబ్రవరి 21 (నిఘా న్యూస్):** ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నారాయణపేట జిల్లా దుద్యాల్ మండలం పోలేపల్లి గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం సందర్శించి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకుల ఆశీర్వచనం తీసుకున్నారు. ఈలి కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు మంత్రులు దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డితో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బత్తులను కలిసిన టెన్నిస్ క్రీడాకారుడు ఉమేష్



**రాజానగరం, ఫిబ్రవరి 21 (నిఘా న్యూస్):** రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణని వారి కార్యాలయంలో రాజమహేంద్రవరంకి చెందిన ప్రముఖ టేబుల్ టెన్నిస్ క్రీడాకారుడు, ప్రముఖ పర్వతారోహకుడు ఉమేష్ ఆచంట మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన సాధించిన విజయాలను ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణతో పంచుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆచంట ఉమేష్ ని శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేసి భవిష్యత్తులో మరిన్ని పర్వతాలు అధిరోహించి దేశానికి, మన రాష్ట్రానికి మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే ప్రపంచంలో అతిపెద్ద ఏడు పర్వతాలలో ఒకటైన ఆస్ట్రేలియా ఖండంలోనే అతి పెద్ద పర్వతం మౌంట్ కోజిస్కో పర్వతాన్ని ప్రముఖ టేబుల్ టెన్నిస్ క్రీడాకారుడు, ప్రముఖ పర్వతారోహకుడు ఉమేష్ ఆచంట. రిపబ్లిక్ డే సందర్భంగా పర్వతాన్ని అధిరోహించి ఆస్ట్రేలియా ఖండంలో భారతీయ జాతీయ పతాకం ఎగురవేయడం గర్వకారణం అని పేర్కొన్నారు. మౌంట్ ఎవరెస్ట్‌ని అధిరోహించాలని తాను భావిస్తున్నానని తెలపగా ముఖ్య మంత్రి నారా చంద్రబాబుకి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్ళి సహకరిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

## అడవులకు నిప్పుతో మానవాళి మనుగడకు ముప్పు

- అడవుల సంరక్షణ అందరి బాధ్యత
- వన్య ప్రాణులను రక్షిద్దాం
- టిడిపి నేత ఇరుగు గురుమూర్తి



**చంద్రగిరి, ఫిబ్రవరి 21 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం గాదంకి సచివాలయం నందు ప్రజలకు వన్యప్రాణుల సంరక్షణ అటవీ అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఎస్.హయుద్ బాషా ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి నేత, గాదంకి మాజీ ఎంపీటీసీ ఇరుగు గురునుర్తి విచ్చేసి మాట్లాడారు. పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలంటే మొక్కలను నాటాలని, అడవులను సంరక్షించుకోవాలని పేర్కొన్నారు. అడవికి నిప్పు పెడితే మానవాళి మనుగడకు ముప్పు వాటిల్లుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రైనేజ్ సమస్యలను పరిష్కరించాలి



**పహాడీషరీఫ్, ఫిబ్రవరి 21(నిఘా న్యూస్):** జల్పల్లిలో మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చింతకింది నవీన్ గౌడ్ అన్నారు. జల్పల్లిలో గల్పర్ మిషన్ ఏర్పాటు చేసి మ్యాన్ హోల్ ని క్లీనింగ్ చేపట్టారు పనులను చింతకింది నవీన్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్నాళ్లుగా డ్రైనేజీ సమస్య నెలకొన్నది అన్నారు. సమస్యను మున్సిపాలిటీ కమీషనర్ వెంకట్ రావు దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఈ సమస్యపై వెంటనే స్పందించిన కమీషనర్ ఆదేశాల మేరకు మున్సిపాలిటీ సూపర్వైజర్ బుడుమాల కుమార్ గల్పర్ మిషిన్ తో మ్యాన్ హోల్ ని క్లీన్ చేయించి డ్రైనేజీ సమస్యను పరిష్కరించారు. సమస్యను పరిష్కరించిన కమిషనర్ వెంకట్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. జల్పల్లిలో మళ్లీ మురుగు సమస్యలు తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఔషధ ఆవిష్కరణలో...
# ఆర్గానిక్ కెమిస్ట్రీ పాత్రపై చర్చాగోష్ఠి



**పటాన్‌చెరు, ఫిబ్రవరి 21 (నిఘా న్యూస్):** పాల్గొన్న ప్రముఖ వక్తలు ప్రొఫెసర్ జెరోమ్ లాకోర్, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ ప్రదీప్ కుమార్, ప్రొఫెసర్ శ్రీనివాసరావు గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'వైద్య పదార్థాలు సేంద్రీయ రసాయన శాస్త్ర పాత్ర' అనే అంశంపై శుక్రవారం నిర్వహించిన చర్చాగోష్ఠిలో దేశ, విదేశీ ప్రముఖ వక్తలు పాల్గొన్నారు. వారకా సైంటిఫిక్స్ సహ-సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో, స్విట్జర్లాండ్ లోని జెనీవా విశ్వవిద్యాలయం నుంచి ప్రొఫెసర్ జెరోమ్ లాకోర్ డీఎస్టీ-సెర్బ్ పూర్వ కార్యదర్శి, జేసీ బోస్ నేషనల్ ఫెలో డాక్టర్ ఎస్. చంద్రశేఖర్ మోరెపెన్ ప్రొప్రైటరీ డ్రగ్ రీసెర్చ్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ప్రదీప్ కుమార్ సస్మల్, హైదరాబాద్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ వై.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఆర్గానిక్ కెమిస్ట్రీ ఔషధ పురోగతికి పునాదిగా ఎలా పనిచేస్తుందనే దానిపై వారు లోతైన అవగాహనను కల్పించారు. వైద్యంలో ఆర్గానిక్ కెమిస్ట్రీ ప్రాథమిక పాత్రను, కొత్త ఔషధాలను రూపొందించడంలో, సంశ్లేషణ చేయడంలో దాని ప్రాముఖ్యతను వారు నొక్కి చెప్పారు. ఔషధ సమ్మేళనాలలో అధిక భాగం ప్రకృతిలో సేంద్రీయంగా ఉన్నాయని, శాస్త్రవేత్తలు లక్ష్య చికిత్సా ప్రభావాలను సాధించడానికి పరమాణు నిర్మాణాలను చక్కగా ట్యూన్ చేయడానికి వీలు కల్పిస్తుందని వారు స్పష్టీకరించారు. రసాయన నిర్మాణం, జీవ కార్యకలాపాల మధ్య సంక్లిష్ట సంబంధాన్ని కూడా పరిశీలించడంతో పాటు, ఈ అవగాహన వివిధ వ్యాధులకు వినూత్న ఔషధాల అభివృద్ధిని ఎలా సాధ్యం చేస్తుందో విశదీకరించారు. ఔషధ ఆవిష్కరణలో సేంద్రీయ రసాయన శాస్త్రం అనివార్య పాత్ర ఈ చర్చాగోష్ఠిలోని ఒక ముఖ్యమైన విషయం. ఔషధ ఆవిష్కరణను నడిపించే అధునాతన సింథటిక్ పద్ధతులపై నిపుణులు వివరించారు. రెట్రోసింథటిక్ విశ్లేషణ వంటి పద్ధతులు సేంద్రీయ రసాయన శాస్త్రవేత్తలకు జీవ లక్ష్యాలతో సమర్థవంతంగా సంఘర్షణ చెందే నూతన అణువులను రూపొందించడానికి, సంశ్లేషణ చేయడానికి తోడ్పడడంతో పాటు, సంచనాత్మక ఔషధాల సృష్టికి దారితీస్తాయన్నారు. అంతే కాకుండా, సేంద్రీయ రసాయన శాస్త్రం ఔషధ శాస్త్రానికి వెన్నెముక అని, ఇది ఔషధ సంశ్లేషణ, సూత్రీకరణ, డెలివరీని ప్రభావితం చేస్తుందని వక్తలు అభిప్రాయపడ్డారు. సేంద్రీయ అణువుల సంక్లిష్టతలను, వాటి ప్రతిచర్యాత్మకతను అర్థం చేసుకోవడం ద్వారా, పరిశోధకులు బాధలను తగ్గించే, జీవిన నాణ్యతను పెంచే ప్రాణాలను రక్షించే మందులను అభివృద్ధి చేస్తూనే ఉన్నట్టు వారు తెలిపారు. వైద్య పురోగతికి మూలస్తంగా సేంద్రీయ రసాయన శాస్త్రం ప్రాముఖ్యతను ఈ చర్చాగోష్ఠి పునరుద్ఘాటించింది. ఇది ఆరోగ్య సంరక్షణలో భవిష్యత్ పురోగతులకు మార్గం సుగమం చేస్తోంది. తొలుత, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా అతిథులను స్వాగతించి, సత్కరించారు. కార్యక్రమ సమన్వయకర్తలు డాక్టర్ రాంబాబు గుండ్ల, డాక్టర్ పూర్ణచంద్రరావు వందన సమర్పణ చేశారు.

## బడ్జెట్‌లో విద్యకు 15శాతం నిధులు కేటాయించాలి : డిబిఎఫ్



**వరంగల్, ఫిబ్రవరి 21 (నిఘా న్యూస్):** రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తామనే హామీ నిలబెట్టుకోవాలని, నిధులు కేటాయించకపోవడం వివక్షతకు దారిచూపుతుందని డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు కొమ్ముల కర్ణాకర్ అధ్వర్యంలో దామెర తహాసిల్దార్ కార్యాలయంలో తహాసిల్దార్ జ్యోతి వరలక్ష్మికి వినతిపత్రం ద్వారా ప్రభుత్వానికి తెలిపారు. ఈ సందర్బంగా రాజేందర్, కరుణాకర్ మాట్లాడుతూ 2024- 25 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ లో కేవలం 7 శాతం నిధులు మాత్రమే కేటాయించారు. రానున్న 2025-26 బడ్జెట్ లోనైనా ఎన్నికల హామీ ప్రకారం 15 శాతం నిధులు కేటాయించి మాట నిలబెట్టుకోవాలన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులు కరువై విద్యార్థులు సమస్యల మధ్య చదువులు సాగిస్తున్నారని అసర్ నివేదిక స్పష్టం చెసిందన్నారు. అసర్ నివేదిక ప్రకారం 5.4 శాతం పాఠశాలలో టాయిలెట్స్ లేవని 19 శాతం బడులు పాడుబడ్డాయని పేర్కొన్నది. పాఠశాలలో 27శాతం బాలికలకు ముత్రశాలల సౌకర్యం లేవని అసర్ నివేదిక తేల్చిందన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన 2024 అబ్ స్ట్రాక్ నివేదిక ప్రకారం 11.95 శాతం పిల్లలు డ్రాప్ అవుట్ గా మారి బడి బయట ఉన్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన అంతర్జాతీయ మోడల్ స్కూల్ ల నిర్మాణాలను యుద్ధ ప్రాతిపాదికన పూర్తి చేయాలని ,ప్రతి మండల కేంద్రంలో ప్రారంభించాలని విన్నవిస్తున్నామన్నారు. గురు కులాలకు, సంక్షేమ వసతి గృహాలకు పక్కా భవనాలను నిర్మించాలని కొరుతున్నామన్నారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం, గురుకులాలలో, సంక్షేమ వసతి గృహాలలో పౌష్టికాహారం అందించాలని ,ప్రభుత్వ పర్యవేక్షణ మరింత పకడ్బందీగా చేయాలి. ప్రభుత్వ విద్యాలయంలో నాణ్యమైన ,సమాన విద్యను అందించి ప్రభుత్వ విద్యా వ్యవస్థను పరిరక్షించాలని డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్,వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కొమ్ముల కరుణాకర్ ప్రభుత్వాన్ని కోరారు.

## టీసీసీ ఆధ్వర్యంలో మాతృభాషా దినోత్సవం



**హైదరాబాద్, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** మాతృభాష వల్ల విజ్ఞానం వస్తుందని తెలంగాణ హైయర్ ఎడ్యుకేషన్ వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తం అన్నారు. తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్(టీసీసీ) రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో మెథడిస్ట్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ సెమినార్ హాల్లో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. జాతీయ పర్యావరణ పరిరక్షణ అభివృద్ధి మండలి సలహాదారులు, ప్రముఖ విద్యావేత్త డా.కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఒక జాతి సాంస్కృతికంగా పురోగతి సాధించాలంటే ప్రథమ భాషే కీలక పాత్ర అని అన్నారు. టీసీసీ రాష్ట్ర అధ్యక్షులు డా.రాజనారాయన్ ముదిరాజ్ మాట్లాడుతూ గత 40 సం.లుగా ప్రజా సంక్షేమ అభివృద్ధి కోసం చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. ఓయూ తెలుగు శాఖ అధిపతి ప్రొఫెసర్ సాగి కమలాకర శర్మ, హైదరాబాద్ యూనివర్సిటీ సంస్కృత విభాగం అధిపతి ప్రొఫెసర్ అంబ కులకర్ణి, ద ఇంగ్లీష్ అండ్ ఫారెన్ లాంగ్వేజ్ యూనివర్సిటీ హిందీ శాఖ అధిపతి ప్రొ.రేఖారాణి, మౌలానా అబ్దుల్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ ఉర్దూ శాఖ అధిపతి ప్రొఫెసర్ అబ్దుల్ కలాంకు లాంగ్వేజ్ ప్రొఫెషన్ ఎక్సలెన్సీ అవార్డు-25ను ప్రశంసా, పత్రంతో సన్మానించి అందజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ప్రభు, లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సమర్పన్ డైరెక్టర్ లైన్ ప్రేమ్చంద్ మునోట్ జైన్, డా.రవితేజ, యాస్మిన్ కౌసర్, బత్తుల హేమంత్, కళాశాల పిఆర్‌ఓ శ్రీకాంత్, ఎం.లింగమూర్తి, పి.సమృద్ధి, ఆర్ వైష్ణవి, ఏ.సృజన, డిపార్ట్మెంట్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సైన్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యాపీఠం కృషి అభినందనీయం

### మాజీ మంత్రి జానారెడ్డి



**సంగారెడ్డి, ఫిబ్రవరి21(నిఘా న్యూస్):** ఆధ్యాత్మిక ధార్మిక సేవా కార్యక్రమాల్లో శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠం చేస్తున్న కృషి అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ ఆంధ్ర ప్రదేశ్ మాజీ హోం శాఖ మంత్రి జానారెడ్డి అన్నారు. సంగారెడ్డి మండలం ఫసల్వాదిలోని శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠంలో మహాశివరాత్రి సందర్భంగా నిర్మిస్తున్న 1.08 కోటి రుద్రాక్షలతో శివలింగాన్ని శుక్రవారం సందర్శించారు. ప్రపంచంలోనే మొదటిసారిగా రుద్రాక్షలతో శివలింగాన్ని ఇక్కడే తయారు చేస్తున్నామని విద్యాపీఠం వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ డాక్టర్ మహేశ్వర శర్మ సిద్ధాంతి జానారెడ్డికి వివరించారు. గతంలో భస్మ లింగం, పత్ర లింగాలను కూడా మహాశివరాత్రికి తయారు చేసినట్లు సిద్ధాంతి వివరించారు. ఆశ్రమంలో కైలాస ప్రస్తార మహా మీరు పంచముఖ ఉమామహేశ్వర స్వామి దేవాలయ నిర్మాణం కూడా జరుగుతుందని జానారెడ్డికి తెలిపారు. ప్రకృతి నుంచి వచ్చిన వస్తువుల మాత్రమే దేవాలయంలో వాడుతున్నామని పేర్కొన్నారు. చిన్న వయసులోనే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని జానారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో గ్రంథాల సంస్థ మాజీ చైర్మన్ తోపాజి అనంత కిషన్, విద్యాపీఠం సభ్యులు ప్రశాంత్ కుమార్, దారం సంజయ్, విఠల్ దాస్, రాజేంద్ర మహేందర్, భైరవ ప్రసాద్ పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమ నిర్ణేతలు

### మాజీ మున్సిపల్ పాలకవర్గానికి సన్మానం



**పటాన్‌చెరు, ఫిబ్రవరి 21 (నిఘా న్యూస్):** ప్రజాస్వామ్యంలో పదవులు ఉన్నా లేకపోయినా ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండాలని సమయం వచ్చినప్పుడు ప్రజలే తిరిగి అవకాశం ఇస్తారని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ ఫంక్షన్ హాలులో ఎమ్మెల్యే జిఎంఆర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని తెల్లాపూర్, అమీన్పూర్, బొల్లారం మున్సిపాలిటీల తాజా మాజీ పాలకవర్గాలను ఆయన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల కాలంలో నూతనంగా ఏర్పడిన అమీన్పూర్, తెల్లాపూర్, బొల్లారం మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డుని అభివృద్ధికి ప్రత్యేకగా తీర్చిదిద్దామని తెలిపారు. ప్రతి పాలకవర్గ సభ్యుడు ప్రజల సమస్యల పరిష్కారంలో ముందున్నారని అభినందించారు. భవిష్యత్తులోనూ ఇదే పంథాలో కొనసాగాలని కోరారు. సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ తాను అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. అమీన్పూర్, బొల్లారం మున్సిపాలిటీల పరిధిలో దశాబ్ద కాలంగా పెండింగ్ లో ఉన్న మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం అందించడం జరిగిందని గుర్తు చేశారు. అనంతరం పాలకవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, రామచంద్రపురం కార్పొరేటర్ పుష్ప, మాజీ కార్పొరేటర్లు శంకర్ యాదవ్, తొంట అంజయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్లు లలిత సోమిరెడ్డి, తుమ్మల పాండురంగారెడ్డి, రోజా బాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసిలు సుధాకర్ రెడ్డి, బాల్ రెడ్డి, మాజీ ఎంపీపీలు దేవానందం, రవీందర్ రెడ్డి, యాదగిరి యాదవ్, దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, సోమిరెడ్డి, గూడెం మధుసూదన్ రెడ్డి, అఫ్జల్,పాండు, మాజీ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## తహసిల్దార్ కార్యాలయంలో రికార్డుల తనిఖీ

### జిల్లా అదనపు జిల్లా కలెక్టర్ విజయేందర్ రెడ్డి

**శామీర్‌పేట, ఫిబ్రవరి 21 (నిఘా న్యూస్):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శామీర్ పేట తహసిల్దార్ కార్యాలయంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అదనపు జిల్లా కలెక్టర్ విజయేందర్ రెడ్డి రెవెన్యూ రికార్డులను పరిశీలించారు. తాసిల్దార్ యాదిరెడ్డి రికార్డుల వివరాలను అదనపు కలెక్టర్ కు వివరించారు. అనంతరం అదనపు కలెక్టర్ రికార్డ్ రూమ్ లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఈడీఎం శ్రవణ్ డిప్యూటీ తాసిల్దార్ సంయుక్త తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్‌కు ఐడి కార్డు అందించిన ఎమ్మెల్యే



**జగ్గంపేట, ఫిబ్రవరి 21 (నిఘా న్యూస్):** స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావుకు ప్రభుత్వం జారీచేసిన ఐడెంటి కార్డు జగంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండల సభ్యులు జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా తీసుకుని ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ జ్యోతుల నెహ్రూ ఆశీస్సులతో రాష్ట్ర పదవి అందుకోవటంతో ఆయన చేతుల మీదుగా ఐడి కార్డు కూడా తీసుకోవడం జరిగిందని ఆయన నాకిచ్చిన గౌరవానికి మరింత వన్నె తెచ్చే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, పోతుల మోహనరావు, బదిరెడ్డి అచ్చన్న దొర, దాసరి సీతారామకృష్ణ, కంటే బుల్లబులు,సుంకర సీతారామయ్యతదితరులు పాల్గొన్నారు.

## నన్నయ్య యూనివర్సిటీ వీసీ ప్రసన్నకు సన్మానం


### ఘనంగా మాతృభాషా దినోత్సవం



**కోరుకొండ, ఫిబ్రవరి 21(నిఘా న్యూస్):** ఫిబ్రవరి 21 మాతృభాషా దినోత్సవం కావున ఈ సందర్భాన్ని పురస్కరించుకుని నన్నయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఎస్.ప్రసన్నని గౌరవించుకుని సన్మానించడం జరిగినది. అలాగే కీర్తిశేషులు ప్రముఖ కవి సాహితీవేత్త, విశ్వనాథ సత్యనారాయణ శిష్యులు, కీర్తిశేషులు నండూరి కృష్ణమాచార్యుల కోడలు నండూరి జయలక్ష్మిని, భాషని గౌరవించుకునే భాగంలో వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో రోటరీ రాజమహేంద్రవరం ఐకాన్స్ చాటర్ ప్రెసిడెంట్, ఆర్‌టిఎన్ రాజా ఆర్ టి ఎన్ పి శివకుమార్, ఆర్ టి ఎన్ నీరుకొండ వీరన్న చౌదరి నల్లమల్లి చారిటీ ట్రస్ట్ చైర్మన్ నల్లమిల్లి సుబ్బారావు పాల్గొన్నారు.

## నిర్దేశించిన ప్రకారం రీ సర్వే చేపట్టాలి

### జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు



**గోకవరం, ఫిబ్రవరి 21 (నిఘా న్యూస్):** శుక్రవారం గోకవరం మండలం మల్లవరం గ్రామంలో రీ సర్వే పనుల గ్రౌండ్ ట్రూథింగ్ పనుల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు మాట్లాడుతూ సగటున సర్వే బృందాలు రోజుకి 15ఎకరాల్లో సర్వే నిర్వహించాల్సి ఉందన్నారు. ఇందుకోసం జిల్లా వ్యాప్తంగా 139 బృందాలను నియమించామన్నారు. అయితే ఆమేరకు పురోగతి లేదని తెలిపారు. దేవరపల్లి మండలంలో 59.84 ఎకరాల్లో , గోకవరం మండలంలో 44.9 ఎకరాల్లో నిన్నటి రోజున పూర్తి చెయ్యగా, పురోగతిలో కొవ్వూరు 15.75ఎకరాలు, గోపాల పురం 22.52 ఎకరాలతో దిగువున ఉన్నారు. జేసి వెంట జిల్లా సర్వే అధికారి బి.లక్ష్మి నారాయణ, మండల రెవిన్యూ, సర్వే అధికారులు, సచివాలయ సిబ్బంది, రైతులు భూ యజమానులు ఉన్నారు.

## జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధ జన్మదిన వేడుకలు

**పటాన్‌చెరు, ఫిబ్రవరి 21 (నిఘా న్యూస్):** సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు, అమీనుపూర్ 15 వార్డు మాజీ కౌన్సిలర్ కాటా సుధారాణి జన్మదినం సందర్భంగా అభిమానులు నివాసానికి వచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అమీనుపూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి. శశిధర్ రెడ్డి కాటా సుధారాణి ని శాలువాతో సత్కరించి పూల బొకేని అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మున్నా, బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం ఛైర్మన్ బి. సుధాకర్ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు మల్లేష్, లక్ష్మీకాంత్ రావు, ఎల్లయ్య, అమీనుపూర్ శ్రీనివాస్, చంద్ర శేఖర్, ప్రశాంత్ రెడ్డి, జీతప్ప, సతీష్, మస్తాన్ నాయుడు, కృష్ణా యాదవ్, నారాయణ, మల్లా రావు, ఇసుకబాయి గోపాల్ రెడ్డి, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



# ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేస్తామని మోసం చేసిన కాంగ్రెస్

**కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్**



**షాద్‌నగర్, ఫిబ్రవరి 21(నిఘా న్యూస్):** ఎన్నికలకు ముందు ఫ్రీ గా ఎల్ఆర్ఎస్ చేస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే మాటతప్పి, తెలంగాణ ప్రజలను మోసం చేశారని కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ పై రేవంత్ రెడ్డి అప్పుడో మాట ఇప్పుడో మాట మాట్లాడుతున్నారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేస్తామని ప్రకటించి, ఇప్పుడు ప్రజలను మోసం చేసి మార్చి 31వ తేదీలోపు కడితే 25 శాతం రాయితీ ఇస్తాననడం మాట తప్పటమే అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆనాటి ప్రభుత్వాన్ని ఎల్ఆర్ఎస్ ను అనేక రకాలుగా విమర్శించిన నేటి మంత్రులు కేసులు వేశారని,మరి నేడు ఇచ్చిన మాట తప్పి అధికారంలోకి రాగానే ఒక మాట మాట్లాడుతున్నారని విమర్శించారు. రోజు కూలీ చేసే ప్రజలు, మధ్యతరగతి వాళ్ళు రూపాయి రూపాయి కూడబెట్టి కొన్న స్థలాలపై ప్రభుత్వాలు ఆదాయాలు సమకూర్చుకోవడం సిగ్గుచేటు అని, ప్రభుత్వం ఇలాంటి నిర్ణయాల వలన సామాన్య ప్రజలు ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు మానుకోవాలని, లేని పక్షంలో ప్రజల చేతిలో తగిన గుణపాఠం తప్పదని అన్నారు. కనుక వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ మేరకు ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేయాలని డిమాండ్ చేశారు.

# అసెంబ్లీ సమావేశాల్లో ఉద్యమకారుల బిల్లు పెట్టాలి



**వలిగొండ, ఫిబ్రవరి 21 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసిన ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు కోసం వచ్చే అసెంబ్లీ సమావేశంలో ఉద్యమకారుల బిల్లు పెట్టాలని టియు జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇవ్వాలా ప్రభుత్వం నడుస్తున్నది అంటే ఉద్యమకారుల త్యాగ ఫలితమే అనే దాన్ని గుర్తించుకోవాలని ఆయన అన్నారు అనేక పోరాటాలతో త్యాగాలతో బలిదానాలతో రాష్ట్రాన్ని సాధిస్తే గత పది సంవత్సరాల కాలంలో ఉద్యమకారుల చరిత్ర ఊసే లేకుండా చేశారని కానీ ప్రస్తుత ప్రజా ప్రభుత్వమైనా ఉద్యమకారులకు గుర్తింపు ఇస్తుందని నమ్మకం ఉన్నదని ఆ నమ్మకాన్ని నిలబెట్టుకొని ఉద్యమకాలకు ఇచ్చిన హామీలను 30 వేల రూపాయల పెన్షన్ 250గజాలు ఇంటి స్థలంతో పాటు మిగతా రాయితీలు కల్పించి గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పబ్బు లక్ష్మయ్య, రమేష్, విజయలక్ష్మి, సత్తయ్య, లింగయ్య, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేట వసతి గృహంలో ఆకస్మిక తనిఖీలు



**వలిగొండ, ఫిబ్రవరి 21(నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ అధ్వర్యంలో వలిగొండలోని శాంతి నిలయం(బాలికల వసతి గృహం), టేకులసోమారం గ్రామంలో గల సాధన మానసిక వికలాంగుల ఆశ్రమం ను చైర్మన్ ఎం ఉషశ్రీ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. బాలికల వసతి గృహంలో విద్యార్థుల వసతులు, బోజన సదుపాయాలు, బాత్రూంలు, ఇతర సౌకర్యాలు తదితర అంశాలపై, రికార్డులు పరిశీలించారు. మానసిక వికలాంగుల ఆశ్రమంలో వారికి కల్పిస్తున్న వసతులు, సౌకర్యాలు, మౌలిక సదుపాయాల కల్పన విషయమై, తదితర రికార్డులు పరిశీలించి, వారిని అడిగి తెలుసుకున్నారు.

# రామంతపూర్‌లో మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా**



**రామంతపూర్, ఫిబ్రవరి 21 (నిఘా న్యూస్):** రామంతపూర్లో ఢిల్లీ మహిళా ముఖ్యమంత్రిగా ఆర్యవైశ్య రేఖా గుప్తా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీకి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రామంతపూర్ వైశ్య సంఘం అధ్యక్షులు భువనగిరి శ్రీనివాసులు గుప్త, ఐవిఎఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సంభు పాండయ్య గుప్త, నాగేష్ గుప్తా, సతీష్ గుప్తా, రాజు గుప్తా, వాసుగుప్త, శ్రీనివాస్ గుప్తా, కొండయ్య గుప్తా, మంజునాథ్ గుప్తా, దారం వెంకటేష్ గుప్తా, కైలాస గుప్తా, దర్గయ్య గుప్తా, తిరుపతి గుప్తా, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని పండ్లు పంపిణీ చేశారు.

# మహా చండీయాగం ఆహ్వాన పత్రిక అందజేత

**ధర్మపురి, ఫిబ్రవరి 21(నిఘా న్యూస్):** ఈ నెల 26వ తేదీన మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని ధర్మారం మండలం కొత్తూరు గ్రామ శివారులోని శివానంద ఆశ్రమం వద్ద గల శివాలయంలో ఎన్ఆర్ఐ కొలుముల దామోదర్ యాదవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించనున్న మహా చండీ యాగం కార్యక్రమానికి రావాల్సిందిగా ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు శుక్రవారం ధర్మపురిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆహ్వాన పత్రికను గ్రామస్తులు అందజేశారు.



# రైతులకు పట్టా పాస్ బుక్ ఇవ్వాలని సిపిఎం నిరసన



**అబ్దుల్లాపూర్‌మెట్‌ద, ఫిబ్రవరి 21(నిఘా న్యూస్):** అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధి అనాజ్ పూర్ గ్రామంలోని సర్వే నం. 281లో 125మందికి ఆన్లైన్ చేసి పట్టా పాస్ బుక్ ఇవ్వాలని కోరుతూ శుక్రవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి గ్రామపంచాయతీ కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల యాదయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సర్వేనెం. 281,275,276,278లో 125 ఎకరాలు ఎకరం చొప్పున 125 మందికి 1991లో పట్టా సర్టిఫికెట్లు ఇచ్చి ఆన్లైన్ చేసి పాస్ బుక్కులు కూడా ఇచ్చారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆన్లైన్ తీసేసి పాస్ బుక్కులు ఇవ్వకపోవడం వల్ల రైతులకి రైతుబంధు , రైతు బీమా లాంటి సౌకర్యాలు లేకుండా చేశారు. అనేక సంవత్సరాల నుంచి పాస్ బుక్కులు ఇవ్వాలని రెవెన్యూ అధికారులను, ఎమ్మెల్యే , ఎంపీలను కలిసిన ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రక్కన ఫిలిం సిటీ, సంఘి లాంటి భారీ పరిశ్రమలు ఉండడం వల్ల ఈ ప్రాంతంలో భూములకు రేట్లు అధికంగా ఉన్నాయని ఈ భూమి మీద అధికారులు,ప్రజా ప్రతినిధుల కన్ను పడడంతో ఎట్లైనా ఆ భూములను రైతుల నుండి లాగుకోవాలని ప్రయత్నంలో భాగంగా పాస్ బుక్కులు ఇవ్వడం లేదని ఆరోపించారు. రైతులకు ఈ భూమి తప్ప వేరే భూమి లేదని ఈ భూమిని చూయించి పిల్లల పెళ్లిళ్లు గాని అప్పులు ఆదాయాలు తెచ్చుకొని జీవిస్తున్న ఈ కుటుంబాలను రోడ్డున పడేయాలని ఈ ప్రభుత్వం చూస్తుందని అనాజ్ పూర్ రైతులకు పాసుబుక్కులు ఇచ్చేంతవరకు రైతుల పక్షాన ఎర్రజెండా పోరాడుతుందని అన్నారు. 30 ఏళ్ల క్రితం ఈ భూమి రైతులకు పంచాలని పోరాటం చేసి పట్టా సర్టిఫికెట్లు ఇప్పించింది కూడా సిపిఎం పార్టీ అని పార్టీ మండల కార్యదర్శి ఏర్పుల నరసింహ అన్నారు. మండలంలో ఎక్కడ భూ సమస్యలు ఉంటే అక్కడ సిపిఎం పార్టీ ఉంటుందని, ఈ రైతులకు న్యాయం చేయకపోతే రాబోయే స్థానిక ఎన్నికల్లో మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని గెలవకుండా అడ్డుకుంటామని అన్నారు. కావున స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి స్పందించి రైతులకు పాస్ బుక్కులు ఇప్పించాలని కోరారు. స్థానిక ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే , ఎంపీ స్పందించకపోతే ఆందోళన, పోరాటాలు ఉదృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బోడ సామిల్, జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ జంగయ్య, వెంకటేష్, ముగ్గు రాములు, మండల కమిటీ సభ్యులు గుండె శివ, ఆలేటి ఆటం, వర్కాల ముత్యాలు, వర్గాల బాలరాజ్, పెండ్యాల బిక్షపతి, ఎరుకలి మహేందర్, ఎలకపల్లి మహేష్, రవి ,కృష్ణ, కడారి శ్రీనివాస్, కావాలి రాములు, కావలి మల్లేష్, కావలి జంగయ్య, యాదయ్య రైతులు పాల్గొన్నారు.

# బీసీ కమిషన్ సభ్యురాలు బాల లక్ష్మిని సన్మానించిన పావని



**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 21 (నిఘా న్యూస్):** రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యురాలు బాల లక్ష్మిని మర్యాద పూర్వకంగా కలిసిన ఘట్కేసర్ మున్సిపాలిటీ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని యాదవ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యం ముత్యాలు యాదవ్ ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఘట్కేసర్ మునిసిపల్ లో95శాతం పూర్తి అయినా కుల గణన సర్వే అన్నారు. ఇంకా ఐదు శాతంకూడా ప్రజలు ఇండ్లలో లేకపోడవడం వలన అవలేదు అని, అసంపూర్తి సర్వే కాదు పూర్తి స్థాయి సర్వే నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వేను పూర్తి స్థాయి నిర్వహించి క్షేత్ర స్థాయిలో వివరాలను పొందుపరచాలని కుల గణన పై నిర్వహించిన సమీక్ష సమావేశంలో భారత జాతీయ కాంగ్రెస్ కేవలం ఎన్నికలలో పోరాడే రాజకీయ పార్టీ కాదు.

రాజ్యాంగంలో పొందుపరచబడిన న్యాయం, స్వేచ్ఛ సమానత్వం వాగ్దానం వైపు భారతదేశ ప్రజలందరినీ కలిపే ఉద్యమం కూడా ఇది. భారతదేశం ఈ ప్రయాణంలో పురోగమిస్తున్న కొద్దీ, మన సమాజం మారిపోయింది. సహజంగానే, సమాజం రాజకీయాలు ఎదుర్కొంటున్న సవాళ్లు కూడా మారాయి. ఈ ప్రక్రియలోని ప్రతి అడుగులోనూ, సమాజ అవసరాలను అర్థం చేసుకోవడంలో భారతదేశం గాంధీ, నెహ్రూ, అంబేద్కర్, పటేల్ ఆజాద్ మార్గంలోనే ఉండేలా చూసుకోవడానికి అవసరమైన రాజకీయ పనిని గుర్తించడంలో భారత జాతీయ కాంగ్రెస్ పాత్ర పోషించిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ ముదిరాజ్ మాజీ కౌన్సిలర్ కడుపోలా మల్లేష్ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ బీసీ సెల్ అధ్యక్షులు గాజుల వీరేందర్ యాదవ్, మైనార్టీ అధ్యక్షులు ఫరూక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవ్ రెడ్డి యూత్ వైస్ ప్రసిడెంట్ రఫిక్ , నాయకులు సిరాజ్, కాయుమ్ బాబు కడుపోలా రాజు, మేకల సునీల్ కుమార్ ఫాయుమ్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర నిధులతో చేపట్టిన పథకాల వివరాలు కోరిన బీజేపీ



**బాలాపూర్ ఫిబ్రవరి 21(నిఘా న్యూస్)** రంగారెడ్డి జిల్లా దిశా కమిటీ మెంబర్ అంబోజి శ్రీనివాస్ మీర్పేట్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి, తులసి ముఖేష్ ముదిరాజ్ మాజీ కార్పొరేటర్లు పెండ్యాల నరసింహ, కీసర కృష్ణారెడ్డితో కలిసి కేంద్ర ప్రభుత్వ పథకాలు అమృత్ మిషన్, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, స్వచ్ఛభారత్, స్మార్ట్ సిటీ మిషన్స్ పథకాల ద్వారా విడుదలైన నిధులు, అట్టి నిధులతో పూర్తయిన పనులు, అసంపూర్తిగా ఉన్న పనుల వివరాలను కోరారు. ఈ సందర్భంగా మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ జ్ఞానేశ్వర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంబోజి శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిధుల ద్వారా రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్ లు మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు జిల్లా వ్యాప్తంగా అమలు అయ్యే విధంగా దిశా కమిటీ చైర్మన్ చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని ఈ మేరకు జిల్లా దిశా కమిటీ సభ్యునిగా ముందుగా మహేశ్వరం నియోజకవర్గంలోని అన్ని కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలు, జిహెచ్ఎంసి డివిజన్ లలో పర్యటిస్తున్నామని అందులో భాగంగా మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో పర్యటించామని తెలిపారు.

# కాప్రా ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం

**ప్రెస్ క్లబ్ ను వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాలకు ఉపయోగించుకోవడం పట్ల ఆందోళన**



**కాప్రా, ఫిబ్రవరి 21(నిఘా న్యూస్):** జర్నలిస్టుల సంక్షేమం కోసం కాప్రా ప్రెస్ క్లబ్(489/2020) కృషి చేస్తుందని ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్ష కార్యదర్శులు పటేల్ నరసింహ, కిరణ్ కుమార్ లు అన్నారు. సీనియర్ జర్నలిస్టులు బెలిదే అశోక్,గుమ్మడి హరిప్రసాద్ ల అధ్యక్షతన శుక్రవారం కాప్రా ప్రెస్ క్లబ్ కార్యాలయంలో నూతన కమిటీని ఎన్నుకొని సర్వసభ్య సమావేశం నిర్వహించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ఏర్పడిన కాప్రా ప్రెస్ క్లబ్ ను కొందరు తమ వ్యక్తిగత, స్వార్థ ప్రయోజనాలకి వినియోగించుకుంటున్నారని పలువురు జర్నలిస్టులు విమర్శించారు. ఈ సమావేశంలో కాప్రా ప్రెస్ సభ్యులై ఉండి పనిచేస్తున్న జర్నలిస్టులకు ఐదు లక్షల రూపాయలు వ్యక్తిగత భీమా తీసుకు రావాలని నిర్ణయించారు. అదే విధంగా కాప్రా ప్రెస్ క్లబ్ కు 5 లక్షల రూపాయల వరకు కార్పస్ ఫండ్ ను ఏర్పాటు చేసుకోవాలని తీర్మానించారు. కాప్రా ప్రెస్ క్లబ్ పరిధిలోని జర్నలిస్టుల అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని, ప్రతి నెల సమావేశం ఏర్పాటు చేసుకొని సాధక బాధకాల పై చర్చించుకోవాలని పలువురు జర్నలిస్టులు నూతన కమిటీకి సూచించారు. కాప్రా ప్రెస్ క్లబ్ నూతన కమిటీ అధ్యక్షులుగా పటేల్ నరసింహ యాదవ్, ఉపాధ్యక్షులుగా జి.రోజారాణి, వెంకటాపురం రవి, దిలీప్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా దొమ్మాటి కిరణ్ కుమార్ రావు, సహాయ కార్యదర్శులు గా డి.శ్రీనివాసరావు, జి.కె.ఆంజనేయులు, కోశాధికారిగా యాటరాజు, కార్యవర్గ సభ్యులుగా గంగికృష్ణ, వి.రామచంద్ర మూర్తి, ఎన్.నరేష్ నాయి, సలహాదారులుగా బెలిదే అశోక్, ఎంపల్లి పద్మారెడ్డి,గుమ్మడి హరిప్రసాద్, ముత్యం ముఖేష్ గౌడ్, జి.శ్రీనివాసరావులను ఏకగ్రీవంగా సర్వసభ్య సమావేశం ఎన్నుకున్నారు. త్వరలోనే కాప్రా ప్రెస్ క్లబ్ కార్యాలయంలో నూతన కమిటీని ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమం చేపట్టాలని అందుకు అతిధులుగా ఎంపీ, ఎమ్మెల్యే, పలు జర్నలిస్టు సంఘాల ప్రతినిధులలు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, కాప్రా సర్కిల్ పరిధిలోని వివిధ శాఖల అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల సభ్యులు, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులను ఆహ్వానించాలని నిర్ణయించారు.



# విగ్రహ ప్రతిష్ఠలో ఎమ్మెల్యే పూజలు

**పటాన్‌చెరు, ఫిబ్రవరి 21 (నిఘా న్యూస్):** దేవాలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలని, పురాతన ఆలయాల జీర్ణోద్ధారణకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయం స్థిర ప్రతిష్టాపన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి, మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, శోభా కృష్ణా రెడ్డి, వెంకట్ రెడ్డి, యాదగిరి, రాఘవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# టారో పంప్స్ టెక్స్ మో ఇండస్ట్రీస్ సదస్సుకు విశేష స్పందన



**మేడ్చల్, ఫిబ్రవరి 21(నిఘా న్యూస్):** పంట పొలాలలో వాడే బోరు మెషిన్లకు నాణ్యమైన సేవలు అందించే విధంగా అవగాహన సదస్సు ను మేడ్చల్ పట్టణంలో యాదాద్రి పంప్స్,బోర్ వెల్స్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్లో 150 మంది బోర్వెల్ టెక్నీషియన్లకు అందించాల్సిన సర్వీసుల విషయంలో పూర్తి అవగాహన సదస్సును టారో పంప్స్ టెక్సమో ఇండస్ట్రీస్ వారు చేపట్టారు. హైదరాబాద్ మేనేజర్ చంద్రప్రకాష్ సదస్సులో పాల్గొని టెక్నీషియన్లకు పలు సూచనలు చేశారు. నాణ్యమైన సర్వీసులు అందించడంతోపాటు వినియోగదారుల సమస్యలు పరిష్కారం చేసేందుకు త్వరితగతిన స్పందించాలని సూచించారు. యాదాద్రి బోర్వెల్స్ ప్రొపోరైటర్ రాజు సదస్సులో పాల్గొన్న టెక్నీషియన్లకు హెల్మెట్లను బహుమతులుగా అందజేశారు. టెక్నీషియన్లు ఎల్లప్పుడూ రోడ్డుపై తిరుగుతూ ఉంటారు కాబట్టి వారి భద్రతను దృష్టిలో ఉంచుకొని హెల్మెట్లను బహుమతులుగా అందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ బ్రాంచ్ మేనేజర్ చంద్రప్రకాష్,సీనియర్ సేల్స్ ఆఫీసర్ పి మహేష్,సర్వీస్ మేనేజర్ రాజేష్,ఏరియా సేల్స్ ఆఫీసర్ ఎల్. రవి తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ శతజయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలి



**మహేశ్వరం, ఫిబ్రవరి 21(నిఘా న్యూస్):** సిపిఐ శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఫిబ్రవరి 25న తుక్కుగూడ లక్ష్మీ గార్డెన్ లో జరగబోయే జిల్లాస్థాయి సెమినార్ ను విజయవంతం చేయాలని కమ్యూనిస్టు నాయకులకు, కార్యకర్తలకు మహేశ్వరం నియోజకవర్గ కార్యదర్శి దత్తు నాయక్ పిలుపునిచ్చారు. ఏర్పాట్లను పర్యవేక్షించడం కోసం అలాగే సెమినార్ ముఖ్య ఉద్దేశాన్ని పార్టీ నాయకులకు కార్యకర్తలకు తెలియజేయడం కోసం 22న మధ్యాహ్నం తుక్కుగూడ సమావేశం నిర్వహించబడుతుందన్నారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్ర చారి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు పాల్గొంటారని తెలిపారు.

# ఘనంగా మాతృభాష దినోత్సవ వేడుకలు



**పెదపూడి, ఫిబ్రవరి 21 (నిఘా న్యూస్):** కాకినాడ జిల్లా పెదపూడి మండలం గొల్లల మామిడాడ ద్వారంపూడి కాశీరత్నం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్తి వెంకటరెడ్డి మాట్లాడుతూ ఎన్ని భాషలలో ప్రావీణ్యం సంపాదించిన కష్ట వచ్చినప్పుడు మాతృభాష మాత్రమే బయటకు వస్తుందని పురాణాల్లో అనేక కథలు ఉన్నాయని మాతృభాషను గౌరవించడం అంటే తల్లిని గౌరవించడమే అని దేశభాషలందు తెలుగు లెస్స అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఒక సేవ సంస్థ ఆధ్వర్యంలో పాఠశాల తెలుగు ఉపాధ్యాయులైన పద్మావతి జయలక్ష్మి లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సేవా సంస్థ ప్రతినిధులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# లారీ ఢీకొనడంతో వ్యక్తి మృతి

**తల్లాడ, ఫిబ్రవరి 21(నిఘా న్యూస్):** లారీ ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన తల్లాడ మండలంలోని పాయపురి గ్రామ స్టేజి వద్ద శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బొగ్గుల నాగిరెడ్డి (55) అనే వ్యక్తి టీవీఎస్ ఎక్స్ ఎల్ బండి మీద నారాయణపురం నుంచి కల్లూరు వైపు వెళ్తుండగా లారీ వెనకాల నుంచి ఒక్కసారిగా ఢీకొట్టగా వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు ముత్తగూడెం గ్రామం పెనుబల్లి మండలానికి చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని పోలీసులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



# ఇంటింటి ప్రచారంతో దూసుకు వెళ్తున్న రఘోత్తం రెడ్డి

### బదిలీలు పదోన్నతుల క్యాలెండర్ రిలీజ్ చేయిస్తా

**సంగారెడ్డి, ఫిబ్రవరి 21 (నిఘా న్యూస్):** కరీంనగర్ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి కూర రఘోత్తం రెడ్డి శుక్రవారం ఎన్నికల ప్రచార పర్యటనలో భాగంగా సంగారెడ్డి అర్బన్ మండలం, మునిపల్లి, సదాశివ్పేట్, కోహిర్, జహీరాబాద్దమండలాల ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులను వ్యక్తిగతంగా కలిసి సామాన్య ఉపాధ్యాయుడైన నాకు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు, కార్పొరేట్ విద్యా వ్యాపారులకు మధ్య జరుగుతున్న ఎన్నికలని అభివర్ణించారు. దీంట్లో నన్ను ఆశీర్వదించాలని అభ్యర్థిస్తూ ప్రచారం కొనసాగించారు. గెలిచిన వెంటనే ప్రతి సంవత్సరం మనం అడగకుండానే బదిలీలు, ప్రమోషన్ లు చేపట్టేలా కాలెండర్ రిలీజ్ చేయిస్తానని అన్నారు. అలాగే అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 38సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ స్కూల్ అసిస్టెంట్ గా, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా, మండల విద్యాధికారిగా, జిల్లా నోడల్ ఆఫీసర్గా ప్రభుత్వ పాఠశాలలో చదివే బడుగు బలహీన, మైనారిటీ వర్గాల పిల్లలకు సేవలందిస్తూ ఉపాధ్యాయ సంఘంలో సామాన్య కార్యకర్త నుండి మండల స్థాయి, జిల్లా స్థాయి రాష్ట్ర స్థాయి నాయకులుగా ఉపాధ్యాయ సంక్షేమం, విద్యారంగ అభివృద్ధి కొరకు కృషి చేస్తూ.. విద్యారంగ ఉపాధ్యాయ సమస్యలపై సంపూర్ణ అవగాహన కలిగిన నాయకులుగా, విలువలకు, నిజాయితీకి నిబద్ధతకు కట్టుబడి పని చేశానని అన్నారు. ఆ సేవలకు గాను మీరు నన్ను గడిచిన ఆరు సంవత్సరాల కాలానికి శాసనమండలి ఎన్నుకున్న పదవి కాలంలో అనేక సమస్యలు పరిష్కారానికి కృషి చేశానని అందులో ప్రధానంగా ఉపాధ్యాయులకు ప్రమోషన్స్ బదిలీలను దగ్గరుండి ప్రభుత్వాన్ని ఒప్పించి ఇప్పించడం, 317 జీవోలో అనేక తప్పులు ఉన్నాయి. ఇది బాగోలేదని చెప్పి నేను అన్నప్పుడు కొన్ని సంఘాల నాయకులు ఒప్పుకొని అనేక మంది ఉపాధ్యాయులకు నష్టం కలిగించారని బాధపడ్డారు. పిఆర్సి 30 శాతం ఇప్పించడంలో, మోడల్ స్కూల్స్ సర్వీసెస్, మోడల్ స్కూల్ ట్రాన్స్ఫర్స్, కరోనా సమయంలో అనేక మంది ఉపాధ్యాయులను పలకరించి వారికి



కావలసిన రెండు లక్షల రూపాయల రెమెడీస్ ఇంజక్షన్ ను 20 వేల రూపాయలకు ఇప్పించి ఎన్నో కుటుంబాలను నిలబెట్టాను, రాష్ట్ర మొత్తంలో మంచి కార్యక్రమానికి చెడు కార్యక్రమానికి ఏ టీచర్ అయినా సరే నన్ను ఆహ్వానించినా వెంటనే చేరానని అన్నారు.

అలాగే మరొకమారు ఈ నెల 27న జరిగే ఎన్నికల్లో మీ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటును కూర రఘోత్తంరెడ్డి పేరుకు ఎదురుగా మొదటి (1) ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఉపాధ్యాయులను అభ్యర్థిస్తున్నానని అన్నారు. నన్ను గెలిపిస్తే విద్యారంగ సంక్షేమమే నా లక్ష్యమని ఎమ్మెల్సీ గా గెలిపిస్తే నిరంతరం ఉపాధ్యాయుల వైపు నిలబడి విద్యారంగ సంక్షేమానికి పాటు పడతానని,రాష్ట్రంలో ప్రభుత్వ విద్యాసంస్థ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. కార్పొరేట్, రియల్ ఎస్టేట్ వ్యాపార సంస్థల యజమానులు ధన బలంతో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాన్ని కైవసం చేసుకోవాలని చూస్తున్నారని, ధన రాజకీయాలను ఓడించి ఉపాధ్యాయ ఉద్యమ నాయకుడిని ఎన్నుకోవాలని కోరారు. పాఠశాలలతో సంబంధం లేని వ్యక్తులను గెలిపిస్తే ఉపాధ్యాయుల విలువలు దిగజారుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఎన్నికలు ఉపాధ్యాయుడి ఆత్మ గౌరవానికి ప్రతీకాగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సయ్యద్ సాబేర్ అలి శ్రీనివాస్ రాథోడ్ లు అన్నారు. అలాగే జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ ఈ ఎన్నికలలో పాల్గొనే అవకాశం కేవలం మేధావులకు మాత్రమే ఉందని, దానిని సద్వినియోగం చేసుకుంటూ కూర రఘోత్తం రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ఎస్టియు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సయ్యద్ సాబేర్ అలి,శ్రీనివాస్ రాథోడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్ కుమార్ ,జిల్లా ఆర్థిక కార్యదర్శి రమణకుమార్ ఖయ్యూం, ఎన్కేశాలి, జహీరాబాద్ మండల అధ్యక్షులు అబ్దుల్ సమీ , ప్రధాన కార్యదర్శి అబ్దుల్ మాజిద్, జీవన్ రాథోడ్, బషీర్ అహ్మద్, హపీజ్ సాబ్ తదితరులు పాల్గొన్నారు.



## పహాడీషరీఫ్ దర్గాలో సబితా ఇంద్రారెడ్డి ప్రార్థనలు

**మహేశ్వరం, ఫిబ్రవరి 21 (నిఘా న్యూస్):** జల్పల్లి మున్సిపాలిటీ పరిధిలోని పహాడీషరీఫ్ గ్రామంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన హజరత్ సయ్యదినా బాబా షర్ఫుద్దీన్ సోహ్రవార్ది రహమతుల్లా గంధోత్సవం సందర్భముగా మహేశ్వరం ఎమ్మెల్యే మాజీ మంత్రి పి. సబిత రెడ్డి దర్గాను దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. గుట్ట పై భాగంలో సుమారు 360 మెట్లను కలిగి ఉన్న దర్గాకు వెళ్లి చాదర్ ను సమర్పించారు. అనంతరం స్థానిక బీఆర్ఎస్ నేతల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి మత పెద్దలకు చాదర్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రసిద్ధిగాంచిన పహాడీషరీఫ్ దర్గాను కుల మతాల కతీతంగా భక్తులు దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. బాబా షర్ఫుద్దీన్ దర్గాను దర్శించుకుంటే ఉన్న కష్టాలు తొలగిపోయి ప్రజల సంతోషంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి పురపాలక సంఘం కమిషనర్ వెంకట్రామ్, బీఆర్ఎస్ నాయకులు షేక్ అఫ్జల్, యంజాల జనార్ధన్, ఎం.ఏ హుస్సేన్, ఆరిఫ్ అలీ, అబ్బాస్, సోషల్ మీడియా ఇన్చార్జి సాంబశివ, మత పెద్దలు పాల్గొన్నారు.

## అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**నిజాంపేట్, ఫిబ్రవరి 21 (నిఘా న్యూస్):** సంగారెడ్డి జిల్లా శుక్రవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాధాకృష్ణ తల్లి లింగమ్మ (80) హఠాత్తుగా గుండెపోటు రావడంతో అక్కడికక్కడే మృతి చెందింది.మరణించిన విషయం తెలుసుకొని అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి అధైర్య పడొద్దు నేను ఉన్నాను అని భరోసా కల్పించారు. భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ మండల అధ్యక్షులు శంకర్ గౌడ్ మాజీ ఎంపీటీసీ లింగారెడ్డి మాజీ సర్పంచ్ రఘుపతి రెడ్డి రాపర్తి మాజీ ఎంపీటీసీ మల్లేష్ సప్తగిరి సెట్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మిషికిన్ గోబుల సంగమేష్ జాల శంకర్ జింకల వెంకటేశం కాలే చరణ్ నీలి శేఖర్ పందుగు కిష్టయ్య మాజీ ఉపసర్పంచ్ ఇస్మాయిల్ మాజీ ఎంపీటీసీ మన్నె కిష్టయ్య ప్రవీణ్ గౌడ్ శ్రీను దుర్గయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జల్ పల్లిలో దిశా కమిటీ పర్యటించిన

### రంగారెడ్డి జిల్లా దిశా కమిటీ మెంబర్ అంబోజి శ్రీనివాస్



**మహేశ్వరం, అర్బన్, ఫిబ్రవరి 21(నిఘా న్యూస్):** రంగారెడ్డి జిల్లా దిశా కమిటీ మెంబర్ అంబోజి శ్రీనివాస్ జల్ పల్లి మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ శ్రీధర్ గౌడ్,దబిజెపి సీనియర్ నాయకులు గొరిగే మల్లేష్, సంతోష్తో కలిసి జల్పల్లిలో పర్యటించారు. 2018వ సంవత్సరం నుండి జనవరి 31, 2025 సంవత్సరం వరకు కేంద్ర ప్రభుత్వ పథకాలు అమృత్ మిషన్, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, స్వచ్ఛభారత్, స్మార్ట్ సిటీ మిషన్స్ ద్వారా విడుదలైనటువంటి నిధుల, పూర్తయిన పనులను మిగిలిపోయిన పనుల వివరాలను కోరుతూ జల్ పల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంబోజి శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిధుల ద్వారా రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్ లు మున్సిపాలిటీలు గ్రామపంచాయతీలు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు జిల్లావ్యాప్తంగా అమలు అయ్యే విధంగా దిశా కమిటీ చైర్మన్ చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని ఈ మేరకు జిల్లా దిశా కమిటీ మెంబర్ గా ముందుగా మహేశ్వరం నియోజకవర్గంలోని అన్ని కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలు, జిహెచ్ఎంసి డివిజన్ లలో పర్యటిస్తున్నామని అందులో భాగంగా జల్ పల్లి మున్సిపాలిటీలో పర్యటించామని తెలిపారు.

## ఘనంగా మాతృభాష దినోత్సవ వేడుకలు




**దోర్నకల్ ఫిబ్రవరి 21 (నిఘా న్యూస్):** స్థానిక సెయింట్ ఆగ్నేష్ పాఠశాలలో శుక్రవారం మాతృ భాషా దినోత్సవం అంగరంగ వైభవంగా ఘనంగా పాఠశాల కరస్పాండెంట్ ఆంటోనీ ప్రిన్సిపాల్ హెచ్ఎం రాణి, ఉపాధ్యాయ బృందం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ రకాల సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించ బడ్డాయి. అందులో మాతృభాష గొప్పతనాన్ని తెలుపుతూ 9వ తరగతి విద్యార్థులు మేఘన, అశ్విని ప్రదర్శించిన ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ హెలెన్ రాణి కరస్పాండెంట్ పసల ఆంటోనీ పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మాతృభాష అంటే అమ్మ ద్వారా నేర్చుకునేటటువంటి భాషని దానిని మనం ఎప్పుడూ కాపాడుకోవాలని పర భాషలు నేర్చుకున్న మాతృ భాషను, మరవద్దని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగరాజు, ధనలక్ష్మి, రజిత ఉపేంద్ర పాల్గొన్నారు.

## నా బిడ్డ చావుకు పంచాయతీ కార్యదర్శి కారణం

- కుక్కలు కరిచిన యువకుడు చికిత్స పొందుతూ మృతి
- అంగ వైకల్యం ఉన్న తల్లిని ప్రభుత్వం ఆదుకోవాలి
- సుభాష్ పై చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యుల డిమాండ్



**కంగ్టి, ఫిబ్రవరి 21 (నిఘా న్యూస్):** కొడుకు కష్టపడి పని చేస్తేనే తల్లికి ఐదు వేళ్ళు నోట్లోకి వెళ్తాయి.కన్న తల్లీ కడుపు నిండాలంటే ఉన్న ఒక్క కొడుకు కష్టపడాల్సిందే.ఆ కొడుకే ఎవరికీ అందానంత దూరంలో వెళ్లిపోతే ఆ తల్లీ గుండె ఎంత విలవిలా ఆడుతుందో అదే సీన్ కంగ్టి గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన సెక్రటరీ సుభాష్ ఒంటెద్దు పోకడలకు ఆ గ్రామమే భయందోళనకు గురవ్వాల్సిన దుస్థితి నెలకొంది.గ్రామ పెద్దలు చెప్పిన కుక్కలా నియంత్రణలో నిర్లక్ష్యం ఓ నిండు ప్రాణం బలైంది. వివరాల్లోకి వెళితే,గత నెల కంగ్టి గ్రామంలో కుక్కల దాడిలో 16మంది గాయపడిన సంగతి తెలిసిందే.కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడ్డ శ్రీకాంత్ రెడ్డి(26)శుక్రవారం మధ్యాహ్నం చికిత్స పొందుతూ మృతి చెందాడు.హైదరాబాద్ లోని ఓ ప్రయివేట్ దావఖనలో లక్షల్లో ఖర్చు పెట్టి చికిత్స అందించిన యువకుడు మృతి చెందడంతో ఆ తల్లీ రోదన గ్రామస్తులకు కంట తడి పెట్టించాయి.మృతి తండ్రి గతలోనే అనారోగ్యంతో మృతి చెందాడు. దింతో తల్లికి అన్ని తనై బరువు బాధ్యతలు మోస్తూ దొరికిన పనులు చేస్తూ కుటుంబాన్ని పోసిస్తుండే వాడు.శ్రీకాంత్ మృతితో అంగవైకల్యం అయిన కన్న తల్లిని ప్రభత్వం ఆదుకోవాలని గ్రామస్తులు పేర్కొన్నారు.గతంలో స్థానిక సెక్రటరీ సుభాష్ కు గ్రామంలో కుక్కలు విపరీతంగా ఉన్నాయని నియంత్రించలని కోరిన నిర్లక్ష్యంగా కుక్కలు కరిస్తే ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటే తగ్గిపోతుందని నిర్లక్ష్యపు మాటలు మాట్లాడరని అప్పుడే చర్యలు తీసుకుంటే యువకుడు మరణించే వాడు కాదని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. ఎప్పుడు ఎవరికీ కరుస్తాయో నని ఆందోళన చెందుతున్నారు. నిర్లక్ష్యం వహిస్తున్న కంగ్టి సెక్రటరీ సుభాష్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

### వ్యక్తిగత దూషణలు మాని...

## కాలనీ సమస్యల పరిష్కారం ఆలోచించాలి

**బాలాపూర్, ఫిబ్రవరి 21 (నిఘా న్యూస్):** సమస్యలపై పోరాడే వ్యక్తులపై వ్యక్తిగత దూషణలు మాని, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని బీఆర్ఎస్ నాయకులకు బిజెపి నాయకుడు నడికుడ యాదగిరి హితవు పలికారు. తమ నాయకులపై నాలా కబ్జాపై బీఆర్ఎస్ నాయకులు చేసిన ఆరోపణలను వారు ఖండించారు. బడంగ్పేట్ కార్పొరేషన్ లోని శివ సాయి నగర్ నాలా డ్రైనేజీ సమస్య పరిష్కారం కోసం బీజేపీ పోరాడుతుంటే, శివ సాయి నగర్ కాలనీ భూమి అమ్మిన వ్యక్తికి సమస్యలపై భాధ్యత లేదా అని ప్రశ్నించారు. స్థలం అమ్మిన పెద్దబావి ఆనంద్ రెడ్డి పరిష్కారానికి దారి చూపకుండా తన ఫంక్షన్ హాల్ నాలాలో నిర్మించి గత రెండేళ్లుగా సమస్యలు సృష్టిస్తూ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అండతో పబ్బం గడుపుతున్నారని మండిపడ్డారు. రెండు రోజుల క్రితం ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి తనపై భూమి కబ్జా చేశాడని ఆరోపణలు చేసినట్లుగా ఆరోపించిన పెద్దబావి ఆనంద్ రెడ్డి తాను నిర్మించిన ఫంక్షన్ హాల్ లో తన పట్టాభూమి ఆరు గుంటలు భూమి ఉందని తెలిపారు. సంబంధిత శాఖల సర్వేలు చేశాయని, తనపై పోలీస్ కేసు నమోదైందని



చేసిన అబద్ధపు ఆరోపణలను నిరూపించాలని చిత్రం శ్రీను డిమాండ్ చేశారు. ముఖ్యంగా శివసాయి నగర్ కాలనీకి డ్రేనేజ్ సమస్యకు అడ్డంకిగా మారిన ఫంక్షన్ హాలును తొలగించి ఆయా కాలనీల సమస్యలకు పరిష్కారం చూపాలని స్థానిక కన్వీనర్, టీపీఓ, జిల్లా కలెక్టర్లకు వినతి పత్రాలు ఇచ్చినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ కార్పొరేషన్ క్లస్టర్ 1, 2ల అధ్యక్షులు రాల్ల గూడెం రామకృష్ణారెడ్డి రామిడి వీర కర్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటులో చదివే పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపండి

### ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు



**ధర్మపురి, ఫిబ్రవరి 21(నిఘా న్యూస్):** ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు మా విద్యార్థులతో పోటీపడాలని ఓపెన్ సవాల్ విసిరారు.ధర్మారం మండలం రచ్చపల్లిలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ముందస్తుగా బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు.శుక్రవారం రోజున ప్రధానోపాధ్యాయులు సముద్రాల వంశీ మోహనాచార్యుల ఆధ్వర్యంలో గ్రామంలో ఇంటింటా తిరుగుతూ పిల్లలను తమ బడికే పంపాలని కోరారు.ఈ సందర్భంగా వంశీ మోహనాచార్యులు మాట్లాడుతూ ప్రవేటు పాఠశాలల్లో చదివే విద్యార్థులకంటే తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు చదువులలో,అన్ని విషయాల్లో చురుకుగా ఉన్నారని కావాలంటే తమ పాఠశాలలో చదివే విద్యార్థులతో ప్రవేటు పాఠశాలలకు వెళ్తున్న వారు పోటీ పడి ఏ సబ్జెక్టులో అయినా తమ విద్యార్థులను అధిగమిస్తే ఐదువందల రూపాయల బహుమతినిస్తామని లేదంటే ప్రవేటు పాఠశాలల్లో చదివే విద్యార్థులను తమ పాఠశాలకు పంపాలని ఓపెన్ చాలెంజ్ చేశారు. అలాగే ప్రత్యేకంగా రూపొందించిన కరపత్రాలు పంచుతూ ప్రచారం కొనసాగించారు.దీనికి కొందరు తల్లిదండ్రులు స్పందించి రచ్చపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యాభివృద్ధికి ఆకర్షితులై తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలకు పంపిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమలో ప్రధానోపాధ్యాయులు వంశీమోహనాచార్యులు ఉపాధ్యాయులు సంపత్, లక్ష్మణ్, అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్ పర్సన్ తాళ్లపల్లి ప్రమీల, అంగన్వాడి టీచర్ రచన తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

### ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో మంత్రి శ్రీధర్ బాబు

**ధర్మపురి, ఫిబ్రవరి 21(నిఘా న్యూస్):** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ధర్మపురి పట్టణంలోని స్థానిక బ్రాహ్మణ సంఘంలో పట్టభద్రులు,పార్టీ నాయకులు కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు,ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్,ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నరలోపే 56 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే చెందుతుందన్నారు.నిరుద్యోగుల నైపుణ్యాన్ని పెంచే విధంగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ప్రారంభించామన్నారు.గత ప్రభుత్వ హయంలో ఆర్థిక వ్యవస్థ పూర్తిగా గాడి తప్పిందని,ఓటమి భయంతోనే నరేందర్ రెడ్డి పైన దుష్ప్రచారం చేయడం జరుగుతుందన్నారు. 317 జీవో సడలింపు పై న్యాయ నిపుణులతో సంప్రదిస్తున్నమని, మేనిఫెస్టోలో చెప్పిన విధంగా డిఎస్సీ నిర్వహించి, నియామకాలు చేపట్టడం జరిగిందన్నారు. ధర్మపురి ప్రాంతంలోని సంస్కృతాంధ్ర కలశాలను విప్ లక్ష్మణ్ కుమార్ పట్టు పట్టి తిరిగి పునః ప్రారంభించడం జరిగిందన్నారు.నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని ఈ సందర్భంగా తెలిపారు.విప్ లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయంలో నిరుద్యోగుల గురించి కనీసం పాలకులు పట్టించుకోలేదన్నారు. సుమారు100 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్



రెసిడెన్షియల్ హాస్టల్ను ధర్మపురికి మంజూరు చేయడం జరిగిందన్నారు. బీజేపీ నాయకులు వచ్చి తమ అభ్యర్థిని ఓటు వేయాలని అడిగితే మా ధర్మపురిలోని నేరెల్లలో ఏర్పాటు చేయాలనుకున్న నవోదయ విద్యాలయాన్ని మీ పార్టీ ఎంపి వేరే ప్రాంతానికి తీసుకెళ్లాలని చూసారని, మా ప్రాంతం విద్య పరంగా అభివృద్ధి కావడం మీకు ఇష్టం లేదా అని బీజేపీ నాయకులను పట్టభద్రులు ప్రశ్నించాలని కోరారు.పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి కట్టుగా పనిచేసి నరేందర్ రెడ్డి గెలుపు కొరకు కృషి చేయాలని,పట్టభద్రులు నరేందర్ రెడ్డికి 2 నెంబరు పైన మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పట్టభద్రుల ఓటర్లు తదితరులు పాల్గొన్నారు.

## కీసర గుట్టకు ప్రతి సంవత్సరం రెండు కోట్లు

### బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రికి ఆహ్వానం

### కీసరగుట్టను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తాం: ముఖ్యమంత్రి



**కీసర, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** మహా శివరాత్రి సందర్భంగా కీసర గుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో జరిగే బ్రహ్మోత్సవాలకు రావాలని కోరుతూ టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇచ్చే పద్ధతిలో కీసర గుట్ట జాతరకు రెండు కోట్ల రూపాయలు జాతరకు ముందుగానే ఇస్తామని తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ తాటకం నారాయణ శర్మ మాట్లాడుతూ కీసరగుట్టను అధునాతన హంగు లతో పెద్ద ఎత్తున అభివృద్ధి చేస్తామని తెలిపారని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కీసరగుట్ట అభివృద్ధి చేయలేకపోయిందని అందుకు మేము కాంగ్రెస్ ప్రభుత్వంలో కీసరగుట్టను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చామన్నారు. కీసరగుట్ట పాలకమండలి జాతరను సజావుగా సాగేలా చూడాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారని తెలిపారు. ఈ సందర్భంగాలో ఆలయ డైరెక్టర్లు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బంది పనితీరు మరింత మెరుగు పడాలి



**మాడుగల, ఫిబ్రవరి 21(నిఘా న్యూస్):** గ్రామపంచాయతీ సచివాలయ సిబ్బంది పనితీరు మరింత మెరుగుపరుచుకోవాలని విశాఖ జిల్లా పరిషత్ సీఈఓ పి. నారాయణమూర్తి సూచించారు. సీఈవోగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా శుక్రవారం మాడుగుల వచ్చారు. మండల పరిషత్ కార్యాలయం లొ జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివిధ రకాల సర్వేలు వాటి ప్రస్తుత పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు.

## మాల కార్పొరేషన్ చైర్మన్ ని కలిసిన నేతలు



**చంద్రగిరి, ఫిబ్రవరి 21 (నిఘా న్యూస్)** చిత్తూరు ఉమ్మడి జిల్లా పర్యటనకు విచ్చేసిన మాల కార్పొరేషన్ చైర్మన్ పెద్దపాడు విజయ్ కుమార్. ఈ సందర్భంగా డైరెక్టర్లు యుగంధర్,పూరి మెట్ల కుమారిని చంద్రగిరి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు పాటూరు మోహన్ శుక్రవారం కలిసిన శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. పులిచెర్ల మండలం ఎస్సి నాయకులు గురి వినాయక, పాటూరు సురేంద్రలు చిత్తూరు కలెక్టర్ ఆఫీస్లో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. సమావేశంలో మాల యువత కార్పొరేషన్ ద్వారా ఇండస్ట్రియల్ నెలకొల్పుటకు రుణాలు పొందుటకు సంబంధించి సూచనలు ఇవ్వడం జరిగినది.ఈ అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కు ధన్యవాదాలు తెలియజేశారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్

**• ఓటర్లను ప్రలోభ పెట్టకుండా పకడ్బందీ నిఘా • రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**కరీంనగర్, ఫిబ్రవరి 21 (నిఘా న్యూస్):** ఎమ్మెల్సీ ఎన్నికలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సీఈఓ. పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లను, పోలీస్ కమిషనర్లను, ఎస్పీలను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్ , టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల పై జిల్లాల కలెక్టర్లు, సీపీలు, ఎస్పీలతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయితో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. పోలింగ్ సమీపిస్తున్న నేపథ్యంలో ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా గట్టి నిఘా పెట్టాలని ఆయన సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను జిల్లాల్లో పకడ్బందీగా అమలు చేయాలని, డబ్బు, మద్యం, ఇతర ఆభరణాలు పరికరాల ద్వారా ఓటర్లను ప్రభావితం చేయకుండా జాగ్రత్త పడాలని, క్షేత్రస్థాయి నుంచి వచ్చే సమాచారంతో ఎప్పటికప్పుడు దాడుల నిర్వహిస్తూ వీటిని నిరోధించాలని అధికారులకు తెలిపారు. టీచర్స్, గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ స్థానాలకు జరిగే ఎన్నికలలో పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు అవసరమైన మేర సౌకర్యాలు ఉండే విధంగా చూడాలని, పోలింగ్ కేంద్రాలకు సంబంధిత అధికారులు వెళ్లి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లు తనిఖీ చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు నిరంతర విద్యుత్ సరఫరా ఉండాలని, అక్కడ సీసీ కెమెరాలు. వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేయాలని అన్నారు. జిల్లాలో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల వద్ద అవసరమైన వసతులు కల్పించాలని, ప్రతి పోలింగ్ బృందానికి అవసరమైన మేర పోలింగ్ సామాగ్రి, పోస్టల్ బ్యాలెట్ పత్రాలు, పోస్టల్ బాక్స్ అదేవిధంగా చూడాలని, వీటి తరలింపుకు అవసరమైన వాహనాలను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటు అందించాలని ఆయన తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో




ఉదయం 7.30 మాక్ పోలింగ్ నిర్వహించాలని, సరిగా 8 గంటలకు పోలింగ్ ప్రారంభం కావాలని , ప్రతి రెండు గంటలకు పోలింగ్ వివరాలను ప్రకటించాలని తెలిపారు. పోలింగ్ ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్సులను జాగ్రత్తగా రిసెప్షన్ కేంద్రాలకు తీసుకొని రావాలని, పోలీస్ భద్రతతో బ్యాలెట్ బాక్సులను కౌంటింగ్ కేంద్రాలకు తరలించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలకు అవసరమైన సిబ్బందిని ఎంపిక చేసి శిక్షణ అందించామని అన్నారు. పోలీస్ శాఖ సమన్వయంతో ఎన్నికలు పకడ్బందీగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలో... తాగునీటి బెల్లు ప్రారంభం

**ముస్తాబాద్, ఫిబ్రవరి 21 (నిఘా న్యూస్):** ముస్తాబాద్ మండలం బందనకల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో త్రాగునీటి బెల్లును ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజ్ కుమార్ మాట్లాడుతూ వేసవి కాలం ప్రారంభమైనందున విద్యార్థులకు (డిహైడ్రేషన్) సమస్య ఉండకూడదని ఈ నిర్ణయాన్ని తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. విద్యార్థులు తమ వెంట బాటిళ్లలో తెచ్చుకున్న త్రాగునీటిని తరగతి గదిలోనే త్రాగడానికి బిల్లు కొట్టడం జరుగుతుందన్నారు. అదేవిధంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం కావడం ఘనంగా నిర్వహించడం గర్వంగా ఉందని తెలిపారు దేశభాషలందు తెలుగు లెస్స అని శ్రీకృష్ణదేవరాయలు అన్న మాటను గుర్తు చేశారు. తెలుగు భాష గొప్పతనాన్ని తెలుపుతూ విద్యార్థిని విద్యార్థుల మధ్య తెలుగు పద్యాల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాలల చైర్మన్ సద్ది మంజుల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ



**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 21 (నిఘా న్యూస్):** దక్షిణ కైలాసంగా పేరుగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తిలో దేవస్థానం ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల భాగంగా తొలి రోజున భక్తకన్నప్ప ధ్వజారోహణ నిర్వహించారు. ఆలయంలో అలంకార మండపం వద్ద భక్తకన్నప్ప ఉత్సవ మూర్తులను సుందరంగా వివిధ రకాల పూలమాలలతో చక్కగా అలంకరించి ఆలయ ఆవరణ నుంచి బయలుదేరి భక్త కన్నప్ప కొండకు చేరుకుని అక్కడ కలస్థాపన గణపతి పూజ పుణ్యా వచనము కలశానికి పుష్పాలతో పూజలు చేసి ధ్వజ స్తంభానికి ప్రత్యేక పూజలు చేసి ధ్వజారోహణ చేశారు . ఈ సందర్భంగా దూప దీప నైవేద్యం అఖండ దీపారాధన కర్పూర హారతి సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బాపిరెడ్డి ,మాజీ శ్రీకాళహస్తీశ్వర చైర్మన్ కోలా ఆనంద్, భక్తులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి



**బెల్లంకొండ, ఫిబ్రవరి 21(నిఘా న్యూస్):** పల్నాడు జిల్లా కంచి శ్రీనివాసరావు ఐపీఎస్ ఆదేశాల మేరకు శుక్రవారం బెల్లంకొండ ఎస్సై ప్రవీణ్ సిబ్బందితో కలిసి పేకాట స్థావరంపై దాడి చేశారు. ఎస్సై ప్రవీణ్ మాట్లాడుతూ మండలంలోని న్యూ చిట్యాల గ్రామ శివారులోని ఏర్పాటు చేసిన పేకాట స్థావరంపై విశ్వసనీయ సమాచారం మేరకు దాడి చేశారు. ఈ దాడిలో నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.11,200 రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రవీణ్ తెలిపారు. ఈ దాడిలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కామన్ డైట్ మెనూను తప్పకుండా అమలు చేయాలి



**జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి**

**సిద్దిపేట, ఫిబ్రవరి 21 (నిఘా న్యూస్):** జిల్లా కలెక్టర్ బిసి వెల్ఫేర్ వసతి గృహ సంక్షేమ అధికారులతో కలెక్టరేట్లో సమావేశం నిర్వహించి బీసీ హాస్టల్లో కామన్ డైట్ మెనూ ఇంప్లిమెంటేషన్‌లో ఎదురయ్యే సమస్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఉదయం వివిధ రకాల అ బ్రేక్ ఫాస్ట్ ఆహార పదార్థాలను వండేందుకు సరిపడా వంట పాత్రలు లేవని వాటిని సమకూర్చాలని, కూరగాయలు, నాన్ వెజ్, ఫ్రూట్స్, పాలు, పెరుగు టెండర్ ద్వారా హాస్టళ్లకు సప్లై చేయాలని హెచ్ డబ్ల్యుఓ లు కలెక్టర్ ను కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హాస్టల్ విద్యార్థులు బలంగా ఆరోగ్యంగా ఎదిగేందుకు ప్రభుత్వం రూపొందించిన కామన్ డైట్ మెనూ తప్పకుండా విద్యార్థులకు అందించాలని అన్నారు. మార్కెట్లో అన్ని రకాల కాయగూరలు, ఆకుకూరలు అందుబాటులో ఉన్నాయని ప్రతీ రోజు ప్రతీ పూటకు సూచించిన ఆహార పదార్థాలను మాత్రమే అందించాలని అన్నారు. హాస్టళ్లకు వంట పాత్రలను సరఫరా చేస్తామని అన్నారు. జిల్లాలోని అన్ని బీసీ వెల్ఫేర్ హాస్టల్లను సందర్శించి ఆయా హాస్టల్ లో గల సమస్యలను తెలుసుకొని, అవసరమైన రిపేర్ల వివరాలను నమోదు చేసుకొని నివేదిక అందించాలని జిల్లా ఇన్చార్జి బీసీ వెల్ఫేర్ ఆఫీసర్, డిఆర్డిఓ నాగరాజమ్మను ఆదేశించారు.

## ఉదయ్ కుమార్ ఆశయ సాధనకు పునరంకితం అవుదాం

**19వ వర్ధంతి సభలో సిపిఐ నేత బాగం**



**ఖమ్మం, ఫిబ్రవరి 21(నిఘా న్యూస్)** దివంగత కమ్యూనిస్టు నేత పువ్వాడ ఉదయ్ కుమార్ ఆశయ సాధనకు పునరంకితం కావాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు పిలుపునిచ్చారు. తుదిశ్వాస వరకు కమ్యూనిస్టుగా సమాజ మార్పు కోసం బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయుడు పువ్వాడ ఉదయ్ కుమార్ అని ఆయన తెలిపారు. పువ్వాడ ఉదయ్ కుమార్ 19వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం మమత ఆసుపత్రిలోని ఉదయ్ ఘాట్లో స్మారక స్తూపం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ, విద్యార్థి దశ నుంచి వామపక్ష భావాజలంతో ఉదయ్ కుమార్ పనిచేశారని ఖమ్మం నగరంలో పేదల నివాస స్థలాల కోసం ఆయన సాగించిన పోరాటం అజరామరమన్నారు. నిర్బంధాలకు సైతం వెనకాడకుండా వేలాది మంది నిరుపేదల గూడు కోసం అనేక పోరాటాలకు నేతృత్వం వహించారన్నారు. సజామం పట్ల అవగాహన కలిగి అభ్యుదయ భావజాలంతో పనిచేసిన ఉదయ్ కుమార్ ధన్యుడన్నారు. సమాజాన్ని పాలక వర్గాలు మతం, కులం పేర విభజన చేయాలని చూస్తున్నాయని ఇటువంటి పరిస్థితులకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ఏ ఆశయ సాధన కోసం ఉదయ్ కుమార్ తుదిశ్వాస వరకు పనిచేశారో ఆ ఆశయ సాధనతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తాటి వెంకటేశ్వరరావు,రావి శివరామకృష్ణ, మేకల శ్రీనివాసరావు,హవేలీ కార్యదర్శి ఏనుగు గాంధీ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, సిపిఐ నాయకులు పోటు పూర్ణ, సిపిఐ కార్యాలయ కార్యదర్శి కె. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ నగర్ హౌస్ ఓనర్స్ కన్వీనర్ గా పిసి రెడ్డి

**కో కన్వీనర్‌గా గాదె రమణారెడ్డి**



**బోడుప్పల్, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** బోడుప్పల్ మున్సిపల్ పరిధిలోని ఆంజనేయ నగర్ కాలనీ హౌస్ ఓనర్స్ సంక్షేమ సంఘం కన్వీనర్‌గా పిసి రెడ్డిని ఎన్నుకున్నారు. కో కన్వీనర్ గాదె రమణారెడ్డిని నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీని క్రమ పద్ధతిలో ఉంచేందుకు పార్కుల రక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తామని ప్రకటించారు. గతంలో పార్కు స్థలాలను బిల్డర్ అమ్మకుండా, లోకాయుక్త వరకు వెళ్లి రక్షించు కున్నామని వివరిస్తూ కొంతమంది పార్కుల అమ్మకాలకు తెగబడటం శోచనీయమని అన్నారు. ఇంటికి కిటికీల మాదిరిగా పర్యావరణానికి కళ్ళు లాంటి పార్కు స్థలాలను పరిరక్షించుకుని రేపటి తరాన్ని ఆరోగ్యంగా ఉంచడం కోసం కలిసికట్టుగా పనిచేద్దామని వారు పిలుపు నిచ్చారు. కాలనీలో మంచినీటి పైపులు తరచూ లీకేజీకి గురై నీటి సమస్య ఏర్పడుతుందని, వెంటనే కొత్త పైపులను వేసి రోజు విడిచి రోజు నీటిని సరఫరా చేయాలని వారు కోరారు. పార్కు స్థలాలలో పచ్చదనానికి ప్రాధాన్యత ఇస్తూ మొక్కలను పెంచేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిసి రెడ్డి గాదె రమణారెడ్డి పిలుపునిచ్చారు. త్వరలోనే పూర్తి కార్యవర్గాన్ని ప్రకటిస్తామని ఈ సందర్భంగా వారు ప్రకటించారు.

## అనాధను చేరదేసిన మాతృ దేవోభవ అనాథాశ్రమం



**బాలాపూర్, ఫిబ్రవరి 21 (నిఘా న్యూస్):** బొంగ్లూర్ పరిసర ప్రాంతంలో మతిస్థిమితం సరిగా లేని వ్యక్తి గత మూడు, నాలుగు రోజులుగా చిరిగిన బట్టలు, కాలికి గాయంతో దుర్భరమైన స్థితిలో తిరుగుతుండగా స్థానికులు గమనించి మాతృదేవోభవ అనాధ ఆశ్రమం వ్యవస్థాపకులు గట్టు గిరికి సమాచారం అందించారు. దానితో ఆశ్రమ వ్యవస్థాపకులు గట్టు గిరి వారి టీంతో కలిసి అక్కడికి వెళ్లి ఆదిబట్ల సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేష్ సమక్షంలో ఆ వ్యక్తిని చేరదీసి తమిళనాడుకు చెందిన మురుగదాసుగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేష్ మాట్లాడుతూ మతిస్థిమితం సరిగ్గా లేని అభాగ్యులను చేరదీసి వారికి అన్నిరకాల వసతి, మానసిక వైద్యాన్ని అందించి మాములు మనుషులుగా మార్చి కుటుంబసభ్యుల చెంతకు చేర్చుతున్న గట్టు గిరి సేవాలను కొనియాడారు. వారు చేసే సేవాకార్యక్రమాలకు రాచకొండ పోలీస్ కమీషనరేట్, ఆదిబట్ల పోలీస్ తరుపున ఎల్లవేళలా సహాయ, సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా మారిన పురాతన వంతెన



**బెల్లంకొండ, ఫిబ్రవరి 21 (నిఘా న్యూస్):** మండలం లోని నాగిరెడ్డిపాలెం గ్రామం నుండి నందిరాజుపాలెం గ్రామానికి వెళ్లే మార్గ మధ్యలో ఉన్న వంతెన కూలడానికి సిద్ధంగా ఉన్నది. ఈ వంతెన పై రాకపోకలు ఆగిపోయే ప్రమాదం ఉంది. ఈ వంతెన అతి పురాతమైనది కావడంతో వాహనదారులు ప్రజలు భయానికి లోనవుతున్నారు ఈ వంతెనతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని వాహన చోదకులు ఆందోళన గురవుతున్నారు. ప్రమాదాలు జరగకముందే సంబంధిత అధికారులు వంతెన నూతన నిర్మాణం చేపట్టాలని వాహనదారులు రైతులు కోరారు.

## జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులుగా మట్టా రెడ్డి



**పల్నాడుజిల్లా, ఫిబ్రవరి 21(నిఘా న్యూస్):** గురజాల నియోజకవర్గానికి చెందిన గొట్టె ముక్కల మట్టారెడ్డి నీ శుక్రవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పల్నాడు జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులుగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ యువకుడు ఉత్సాహవంతుడు పార్టీకి ఎప్పుడు అండగా ఉంటూ పార్టీ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనే వ్యక్తికి ఇవ్వడం మంచిదని అభినందించారు. ఈ సందర్భంగా మట్టారెడ్డి మాట్లాడుతూ పార్టీ నాకు అప్ప చెప్పిన బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తానని పార్టీ చేసే కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ముందుంటానని నన్ను నమ్మి నాకు సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులుగా నియామకానికి సహకరించిన గురజాల మాజీ శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి అలాగే జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# సోషలిజం కోసం ప్రపంచం ఎదురుచూస్తుంది

**సిపిఎం నాయకులు చింతల యాదయ్య**

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 21 (నిఘా న్యూస్):** ప్రపంచ మంత సోషలిజం వైపు చూస్తుందిని సిపిఎం పార్టీ మండల సీనియర్ నాయకులు చింతల యాదయ్య అన్నారు. శుక్రవారం ఘట్ కేసర్ సీఐటీయూ కార్యాలయంలో సిపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో రెడ్ బుక్ డే నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 21న ప్రపంచ వ్యాప్తంగా 'రెడ్ బుక్స్ డే'ను ప్రపంచవ్యాపితంగా వామపక్షాలు 1848 ఫిబ్రవరి 21న మొదటిసారి కమ్యూనిస్టు ప్రణాళిక" విడుదలైన సందర్భాన్ని పురస్కరించుకొని 2020 నుండి రెడ్ బుక్స్‌డే కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. 2023 నుండి సీపీఐ(యం) శ్రేణులు కూడా ఇందులో ప్రత్యక్షంగా పాల్గొంటూ అధ్యయనం చేస్తున్నాయని ఆయన అన్నారు. సోవియట్ యూనియన్ కూలిపోయాక కమ్యూనిజం పాతాళానికి తొక్కబడిందని,అది ఇక తిరిగి లేవదని ఆయన తెలిపారు. అమెరికా గర్వంగా ప్రకటించిందని,పడిలేచిన కెరటం లాగా లాటిన్ అమెరికా దేశాల్లో ఎర్ర జెండా రేపరేపలాడుతుందన్నారు. ఎర్రజెండాకు ఎదురుదెబ్బలు తప్ప ఎగురడం ఆగేది లేదన్నారు. 176 సంవత్సరాల క్రితం కమ్యూనిస్టు ప్రణాళిక ద్వారా మార్క్స్, ఎంగెల్స్‌లు అదే చెప్పారు. మన దేశంలో దేవుళ్లను,గుడులను,భక్తిని కూడా వ్యాపారంగా మార్చి వాడుకుంటున్న పరిస్థితి నేడు నెలకొందన్నారు. ప్రపంచం ఈ క్రమంలో తిరిగి సోషలిజం వైపు ఆలోచిస్తున్నారు. దాంతో నేడు పాలకులకు భయం పట్టుకుందన్నారు. 'ప్రపంచాన్ని కమ్యూనిజమనే భూతం ఆవహించింద'ని 'కమ్యూనిస్టు ప్రణాళిక'లో పెట్టుబడి దారులను ఉద్దేశించి మార్క్స్,ఎంగెల్స్ చెప్పారని వారు అన్నారు. 2014లో యువతకు మోడీ చేసిన వాగ్దానాలు పూర్తిగా భంగమయ్యాయన్నారు అధికారాన్ని, కార్పొరేట్ లాభాలను, ఆధిపత్యాన్ని కాపాడుకోవడానికే మతోన్మాదాన్ని ప్రేరేపిస్తున్నారని దీన్ని ప్రశ్నించిన భక్తులు, పురోహితులపై సైతం దాడులకు దిగుతున్నారని చెప్పారు వారికి హిందూమతం మీదకన్నా హిందూత్వ పేరుతో మతోన్మాద రాజకీయాలు చేయడంపైనే ఆసక్తి ఎక్కువగా ఉంది. చిలుకూరు బాలాజీ



ఆలయ పూజారిపై 'రామరాజ్యం' పేరుతో జరిపిన భౌతిక దాడి ఈ కోవకు చెందినదే. శాస్త్ర-సాంకేతిక పరిజ్ఞానం మానవాభ్యున్నతికి బాటలు వేస్తున్నది. సామాజిక రంగంలో శాస్త్రమే కమ్యూనిజం. దాని లక్ష్యం సోషలిజం సాధన. దాన్ని సాధించే దిశలో ఆయుధమే మార్క్సిస్టు సాహిత్యం. దాన్ని యువతరంలోకి తీసుకుపోయి వారికి దిక్సూచిలా మార్చడానికే ఫిబ్రవరి 21న రెడ్ బుక్స్ డే నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి యన్ సబిత, సీపీఎం మండల కమిటీ సభ్యులు కె చంద్ర మోహన్, కడమంచి యాదగిరి, వరికుప్పల రాములు, శివారెడ్డి, వరికుప్పల వెంకటేష్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి రేవంత్ పూజలు

**నారాయణపేట, ఫిబ్రవరి 21 (నిఘా న్యూస్):** నారాయణ పేట జిల్లా అప్పక్ పేట లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. బి.దేవమ్మ, భర్త నర్సింగ్ కు చెందిన స్థలంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కు భూమి పూజ చేశారు.ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగు లేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ,రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు,రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క,రాష్ట్ర గృహ నిర్మాణ స్పెషల్ సెక్రటరీ వి.పి.గౌతం,జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్,మహబూబ్ నగర్ ఎంపి డికె అరుణ, నారాయణ పేట శాసన సభ్యురాలు పర్ణికా రెడ్డి,మక్తల్ శాసన సభ్యులు వాకిటి శ్రీ హరి, షాద్ నగర్ శాసన సభ్యులు వీర్ల పల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ ప్రారంభం

- డబ్బులు సమయం వృధా కాకుండా కేసుల పరిష్కారం
- జిల్లా సెషన్స్ కోర్ట్ జడ్జి,రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ మెంబర్ సెక్రెటరీ సిహెచ్.పంచాక్షరి



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 21 (నిఘా న్యూస్):** కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ల ద్వార,డబ్బులు సమయం వృధా చేసుకోకుండా కేసులను పరిష్కరించవచ్చని రంగారెడ్డి జిల్లా సెషన్స్ కోర్ట్ జడ్జి, తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ మెంబర్ సెక్రటరీ సిహెచ్ పంచాక్షరి తెలిపారు.ఈ సందర్భంగా అత్తాపూర్ వాసుదేవ రెడ్డి నగర్ కాలనీలో నూతనంగా నాంపల్లి శ్రీకాంత్, శంకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బీసీ,ఎస్సీ,ఎస్టి,కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో మీడియేషన్ సెంటర్ అత్తాపూర్ లో ప్రారంభించడం సంతోషంగా ఉందని,ప్రజలకు వివిధ సమస్యలుపై ఇక్కడ పరిష్కరించు కోవడానికి అనుకూలంగా ఉంటుందన్నారు. అలాగే హైకోర్టు న్యాయమూర్తి ఆధ్వర్యంలో కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ లో అనుసరించాల్సిన విధివిధానాలపై మూడు రోజులపాటు శిక్షణ పొందిన 15 మందికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఏ.ఓ,సీనియర్ జడ్జి కళార్చన,రంగారెడ్డి జిల్లా డిఎల్ఎస్ సెక్రెటరీ సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి,ఇతర జిల్లాల న్యాయమూర్తులు,అత్తాపూర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ,ట్రైనింగ్ పొందిన మీడియేషన్ సెంటర్ సభ్యులు రామారావు,సురేష్‌తో పాటు ఇతర సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## రహదారుల్లో గుంటలను పూడ్చిన ఎమ్మార్పీఎస్ నేతలు



**మధిర, ఫిబ్రవరి 21(నిఘా న్యూస్):** మధిర పట్టణంలో రహదారులు అక్కడక్కడ గుంటలతో అధ్వానంగా మారాయి.ప్రధానంగా ఆర్అండ్‌బీ రోడ్లు తారు, కంకర లేచిపోయి గుంతలమయమై వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఆర్అండ్‌బీ అధికారులు కనీస మరమ్మతులను కూడా పట్టించుకోలేదు. దీంతో వాహనదారులు గుంటల్లో పడి గాయాల పాలవుతున్నారు. వాహనదారులు పడుతున్న ఇబ్బందులను చూసి ఎమ్మార్పీఎస్ మధిర మండల అధ్యక్షులు మేకల రాజ స్పందించారు. శుక్రవారం ఎమ్మార్పీఎస్ యూత్ నాయకుడు గద్దల ప్రేమ్ కుమార్ తో కలిసి ఆర్టీసీ బస్టాండ్ ఏరియా,సమీకృత మార్కెట్ ఏరియాల్లో బండిపై సంచులతో మట్టి తెచ్చి గుంటలను పూడ్చారు.ఈ సందర్భంగా మేకల రాజ మాట్లాడుతూ.. పట్టణంలో అనేక చోట్ల రోడ్లు గుండ్లపడి వాహనదారులకు ఇబ్బందిగా మారాయి అన్నారు.కనీసం మరమ్మతులు చేయకపోవడంతో వాహనదారుల ప్రమాదాల బారిన పడుతున్నారని ఆవేదన చెందారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్ల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరారు.

# మున్నాళ్ల ముచ్చటగా బస్తీ దావఖానాలు

- బస్తీ దావఖానాల్లో మందుల కొరత
- రెండు నెలలుగా డాక్టర్లు సిబ్బందికి జీతాలు నిల్
- పట్టించుకోని హైదరాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ

**అంబర్‌పేట, ఫిబ్రవరి21 (నిఘా న్యూస్):** హైదరాబాద్ జిల్లా పరిధిలో డివిజన్ల వారిగా కొనసాగుతున్న బస్తీ దావఖానాలో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఏర్పాటుచేసిన ఈ బస్తీ దావఖానాలు మొదట్లో బాగానే కొనసాగాయి. ప్రస్తుతం ఆ పరిస్థితి లేకుండా పోయింది. ఈ పరిస్థితుల్లో బస్తీ దావఖానాలలో విధులు నిర్వహిస్తున్న వైద్యులు, సిబ్బందికి సరైన సమయానికి జీతభత్యాలు అందడం లేదు. అలాగే ఈ దవాఖానాల్లో అక్కడికి వచ్చి రోగులకు సరిపడా మందులు కరువయ్యాయి. గత ఏడాది కాలంగా ఎప్పుడు జీతాలొస్తాయో తెలియని అయోమయ పరిస్థితుల్లో ఇక్కడి వైద్యులు, సిబ్బంది కొట్టుమిట్టాడుతున్నారు. ఈ క్రమంలోనే గత రెండు నెలలుగా వీరికి అసలే జీతాలు అందని పరిస్థితి నెలకొంది. జీతాలు సరైన సమయానికి రాకపోవడంతో వైద్యులు, సిబ్బంది ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. జిల్లా పరిధిలో దాదాపు 169 బస్తీ దవాఖానాలు కొనసాగుతున్నాయి. ఒక్కో దవాఖానాలో ఒక డాక్టర్, స్టాఫ్ నర్సు, సపోర్టింగ్ స్టాఫ్ విధులు నిర్వహిస్తున్నారు. దవాఖానాకు వచ్చే రోగులను డాక్టర్ పరీక్షించి మందులు, టెస్టులు రాసి, వారికి కావాల్సిన మందులను దవాఖానలోనే ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది. రోగులకు అవసరమైన టెస్టులు కూడా ఇక్కడే చేస్తారు. అన్ని రకాల రక్త పరీక్షలు చేస్తారు. అయితే ప్రస్తుతం ఈ బస్తీ దవాఖానా సుస్తీ చేసింది. ఏడాది కాలంగా ఇందులో పని చేసే వైద్యులు, సిబ్బందికి జీతాలు సరిగ్గా రావడం లేదు. గత డిసెంబర్ నెల నుంచి జీతం అసలే రాలేదు. దీంతో చాలామంది ఆర్థిక ఇబ్బందులకు గురవుతూ తమ ఉద్యోగాలను వదులుకునే పరిస్థితులు నెలకొన్నాయి. విధులకు సక్రమంగా హాజరు కావాలని చెబుతున్న అధికారులు నెల నెల జీతాలు అందించడంలో విఫలమవుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి. అదేవిధంగా ఈ బస్తీ దావఖానాలో మందుల కొరత రోగులను పట్టి పీడిస్తోంది. బస్తీ దవాఖానల్లో గతంలో అన్ని రకాల టాబ్లెట్లు, సిరప్లు అందుబాటులో ఉండేవి. కానీ ప్రస్తుతం చాలా వరకు మందులు అందుబాటులో ఉండడం లేదు. రోగులు ఆస్పత్రికి వస్తే పై నుండి మందుల సరఫరా లేదని,వచ్చిన తర్వాత ఇస్తామని సిబ్బంది చెబుతున్నారు. అయితే వీరికి కావాల్సిన ఇండెంట్‌లు మాత్రం పంపిస్తున్నారు. కానీ అవసరమైన మందులు మాత్రం స్టోర్ నుంచి బస్తీ దవాఖానాలకు రావడంలేదనే ఆరోపణలు ఉన్నాయి. ఇందులో ప్రధానంగా లియోనిట్రోజెన్ టాబ్లెట్లు, అమాక్స్ సిరప్, సీపీఎం సిరప్లు ఇక్కడ అందుబాటులో ఉండడం లేదు. రెండు, మూడు నెలలుగా ఈ మందులు సప్లయ్ కావడం లేదని తెలిసింది. అలాగే ఈ బస్తీ దవాఖానలకు సరఫరా చేసిన డిజిటల్ బీపీ మిషన్లు కూడా సరిగ్గా పని చేయడం లేదు. ఇందులో సెల్స్ ఉంటున్నాయి. వంద మందికి బీపీ పరీక్షలు చేసేవరకు సెల్స్ అయిపోతున్నాయి. కొత్తవి కొనడానికి బడ్జెట్ లేదు. ఛార్జింగ్ సౌకర్యం కూడా లేదు. దీంతో చాలా మందికి బీపీ చెక్ చేయడం లేదు. కొన్ని దవాఖానల్లో వైఫై సౌకర్యం కూడా ఉండడం లేదు. దీంతో ల్యాబ్ కు ఎఫెక్ట్ అవుతున్నది. ఇలాంటి తీవ్రమైన సమస్యలతో జిల్లాలోని బస్తీ దవాఖానల్లో కొట్టుమిట్టాడుతున్నాయి. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు స్పందించి బస్తీ దవఖానాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఇక్కడ విధులు నిర్వహిస్తున్న వైద్యులు సిబ్బందికి సకాలంలో జీతాలు అందేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరారు.




## రూ.30 కే వైద్యంతో పాటు మాత్రలు

### ఫాతిమా వెల్ఫేర్ సొసైటీ క్లినిక్‌లో డాక్టర్ నుజత్ తహెరీన్ ఫాతిమా సేవలు



**తాండూరు ఫిబ్రవరి 21 (నిఘా న్యూస్):** తాండూరు పట్టణ పరిధిలోని పాత తాండూరు ప్రాంతంలోని ఫాతిమా వెల్ఫేర్ సొసైటీ క్లినిక్‌లో డాక్టర్ నుజత్ తహెరీన్ ఫాతిమా చిన్నారులకు, మహిళలకు 30రూపాయలకే నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫాతిమా వెల్ఫేర్ సొసైటీ క్లినిక్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్వల్పకాలిక అనారోగ్య సమస్యలతో క్లినిక్‌కు సందర్శించిన, చిన్నారుల, మహిళల ఆరోగ్యాన్ని ముందస్తుగా పరిశీలించడం జరుగుతుందన్నారు. ఆరోగ్యాన్ని పరిశీలించిన అనంతరం అవసరాన్ని బట్టి అవసరం మేరకు మాత్రలు, ఔషధాలు 30 రూపాయలకే పంపిణీ చేయడం జరుగుతుందని స్పష్టంగా వివరించారు. దీంతో రోజుకు 50మంది నుండి 60మంది చిన్నారులు, 80 మంది నుండి 100మంది వరకు మహిళలు ఆరోగ్య క్లినిక్ ను సద్వినియోగం చేసుకుంటున్నారని వివరించారు. ఈ క్లినిక్ లో సాయంత్రం 5 గంటల నుండి, 7 గంటల వరకు రెండు గంటలు వైద్య సేవలు అందుతాయని పేర్కొన్నారు. తక్కువ రూపాయలకే చిన్నారులకు, మహిళలకు స్వచ్ఛంద సంస్థ ద్వారా వైద్య సేవలు అందించడం తనకు సంతోషంగా ఉందని, తాను పేద మహిళలకు, చిన్నారులకు వైద్య సేవలు అందించడం సంతృప్తికరంగా ఉందని వారి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మహిళలు, చిన్నారులు ఎవరైనా ఈ క్లినిక్ ను సద్వినియోగం చేసుకోవచ్చని కోరారు. జ్వరం, దగ్గు, కడుపునొప్పి, జలుబు, తదితర స్వల్ప కాలిక అనారోగ్య సమస్యలతో ఆసుపత్రికి సందర్శించిన మహిళలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడానికి కృషి చేస్తున్నామని వివరించారు. మహిళల ఆరోగ్యం, చిన్నారుల ఆరోగ్యం విషయంలో తీసుకోవల్సిన ఆరోగ్య జాగ్రత్తలను వివరంగా అవగాహన కల్పించడం జరుగుతుందని వెల్లడించారు. ఆరోగ్య నియమావళిని పాటిస్తే తదితర అనారోగ్య సమస్యలు దరిదాపుల్లోకి చేరవని మహిళలకు భరోసా కల్పించారు. డాక్టర్ రుసుముతోపాటు మాత్రలు, ఔషధాలు కలిపి మొత్తం 30 రూపాయలకే తమకు వైద్య సేవలు అందించడం, మాత్రలు పంపిణీ చేయడం గర్వించదగ్గ విషయమని, ఫాతిమా వెల్ఫేర్ స్వచ్ఛంద సంస్థ సేవలను, డాక్టర్ తహెరీన్ వైద్య సేవలను మహిళలు ధన్యవాదాలు తెలుపుతున్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ఇటువంటి వైద్య సేవలు అందిస్తే బాగుంటుందని ప్రజలు వారి అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## రెండో దఫా కులగణనకు స్పందన కరువు

### ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, గ్యాస్, విద్యుత్ సబ్సిడీకి సంబంధించి దరఖాస్తుల వెల్లువ



**అంబర్‌పేట, ఫిబ్రవరి 21 (నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రెండవ దఫా కులగణన సర్వే అంబర్ పేట సర్కిల్ పరిధిలో కొనసాగుతుంది. వివిధ కారణాలతో మొదటి విడత సర్వేలో వివరాలను అందించలేక పోయిన వారికోసం ప్రభుత్వం ఈనెల 17వ తేదీ నుంచి 28వ తేదీ వరకు రెండవ దఫా సర్వేను చేపట్టింది. ఇందులో భాగంగా సర్కిల్ పరిధిలోని అంబర్ పేట, బాగ్ అంబర్ పేట్, గోల్నాక, కాచిగూడ, నల్లకుంట తదితర డివిజన్ లోని వార్డు కార్యాలయాలలో జిహెచ్ఎంసి అధికారులు అందుబాటులో ఉండి ప్రజల నుంచి కుల గణన సర్వేకు సంబంధించిన వివరాలను నమోదు చేస్తున్నారు. మొదటి విడత సర్వేలో తమ వివరాలను తెలుపని కుటుంబాలు రెండో విడతలో తమ వివరాలను నమోదు చేసుకుంటున్నారు. వార్డు కార్యాలయాల్లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ అధికారులు అందుబాటులో ఉండి కులగణనకు సంబంధించిన వివరాలను నమోదు చేస్తున్నారు. అయితే రోజు పదిమంది వరకు వార్డు కార్యాలయాలకు వచ్చి కుల గణనకు సంబంధించి తమ వివరాలను నమోదు చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు,గ్యాస్, విద్యుత్ సబ్సిడీకి సంబంధించి దరఖాస్తులు చేసుకోవడానికి ప్రజలు పెద్ద సంఖ్యలో వార్డ్ కార్యాలయాలకు తరలి వస్తున్నారు. గతంలో ఈ పథకాలకు సంబంధించి తమ పేర్లను నమోదు చేసుకొని వారు వార్డు కార్యాలయానికి వచ్చి తమకు సంబంధించిన వివరాలను నమోదు చేసుకుంటున్నారు. వార్డు కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తున్న అధికారులు కుల గణన వివరాలతో పాటు, ప్రభుత్వ పథకాలకు సంబంధించి ఆన్ లైన్ ద్వారా నమోదు చేస్తున్నారు.



అమిన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని 993 సర్వేనెంబర్ ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మించినటువంటి 25 ఇళ్లను కూల్చివేసిన రెవిన్యూ సిబ్బంది.

– అమీన్పూర్, ఫిబ్రవరి 21 (నిఘా న్యూస్):

## ప్రాథమిక విద్యార్థులకు... ఏఐ ద్వారా గణిత సామర్థ్యాల సాధన

### పైలెట్ ప్రాజెక్టు కోసం ప్రిన్సిపల్ సెక్రెటరీ యోగితా రాణా వీడియో కాన్ఫరెన్స్



**శామీర్‌పేట, ఫిబ్రవరి 21 (నిఘా న్యూస్):** ఎఫ్ ఎల్ ఎన్ ఫండమెంటల్ లిటరసీ న్యూమరాసి (ప్రాథమిక స్థాయి విద్యార్థులకు భాషా గణిత సామర్థ్యాల సాధన) కార్యక్రమంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ల్యాబ్ ద్వారా పైలెట్ ప్రాజెక్టు చేపట్టడం కోసం పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ యోగితా రాణా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. శుక్రవారం పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితా రాణా రాష్ట్రంలోని ఎంపిక కాబడిన ఆరు జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు జిల్లా విద్యాశాఖ అధికారి ఐ.విజయ్ కుమారితో కలిసి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. రాష్ట్రంలో చేపటనున్న ఈ పైలెట్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఎంపిక చేసిన ప్రాథమిక పాఠశాలలో కంప్యూటర్లను ఇతర మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసి ప్రత్యేకంగా రాష్ట్ర విద్యాశాఖ ద్వారా అందజేసే ఎఫ్ ఎల్ ఎన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టూల్ ద్వారా, పాఠశాలలో భాషా గణిత సామర్థ్యాలలో వెనుకబడిన విద్యార్థులను ప్రత్యేకంగా గుర్తించి ఈ ప్రత్యేకమైన టూల్ ద్వారా విద్యార్థులలో సామర్థ్యాలను పెంపొందించే దిశగా ఈ పైలెట్ ప్రాజెక్టు విజయవంతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటికే కంప్యూటర్ లు అందుబాటులో ఉన్న పాఠశాలల్లో వెంటనే ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి, మరికొన్ని పాఠశాలల్లో కూడా మౌలిక వసతులు ఏర్పాటు చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని వివరించారు.

## పల్లెటూరి పిల్లగాండ్లు పుస్తకాన్ని ఆవిష్కరించిన ఎంఇఓ



**ధర్మపురి, ఫిబ్రవరి 21(నిఘా న్యూస్)** విద్యార్థులు ఆసక్తితో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని నియోజక వర్గంలోని ధర్మారం మండల విద్యాధికారి ప్రభాకర్ అన్నారు. మాతృభాష దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నర్సింహులపల్లిలో విద్యార్థులు రాసిన పల్లెటూరి పిల్లగాండ్లు పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటినుండే ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని దానికి అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా చదవాలని, పదవ తరగతి విద్యార్థులు శ్రద్ధగా చదివి మంచి మార్కులు పొందాలని సూచించారు. విద్యార్థులు ఏ విషయాన్నైనా అసక్తితో నేర్చుకుంటే ఉత్తమ ఫలితాలు పొందవచ్చని అందుకు నిదర్శనమే నర్సింహులపల్లె బడిపిల్లలు రాసిన 'పల్లెటూరి పిల్లగాండ్లు' ఆత్మకథల పుస్తకమని అన్నారు. పాఠశాలకు చెందిన19 మంది విద్యార్థులు రాసిన ఆత్మకథలను తెలుగు ఉపాధ్యాయుడు కందుకూరి భాస్కర్ పుస్తకరూపంలో తీసుకురావడం అభినందనీయమని ఎంఈఓ ప్రభాకర్ కొనియాడారు.ఈ పల్లెటూరి పిల్లగాండ్ల పుస్తకాన్ని ప్రముఖ సాహితీవేత్త తెలుగు ఉపన్యాసకులు ఎర్రోజు వెంకటేశ్వర్లు పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి ప్రధానోపాధ్యాయులు బొజ్జ నరేందర్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ రజిత మల్లేశం, పుస్తక సంపాదకులు కందుకూరి భాస్కర్, ఉపాధ్యాయులు రమేష్, పుష్పలత, శ్రీనివాస చక్రవర్తి, రాం చంద్రారెడ్డి, సతీష్ కుమార్, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాల సభ్యులకు డ్రెస్ కోడ్

- వెయ్యి కోట్లతో నాణ్యమైన రెండు జతల చీరలు
- ఐకెపి ద్వారా మహిళలకు పెట్రోల్ బంకులు, 600 ఆర్టీసీ బస్సులు
- సోలార్ పార్కుల ద్వారా 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి
- మహిళా ఉత్పత్తుల విక్రయానికి వెయ్యి కోట్లతో మూడు ఎకరాలలో మార్కెట్ సదుపాయం





**నారాయణపేట, ఫిబ్రవరి 21(నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లాలోని సింగారం ఎక్స్ రోడ్డు వద్ద రూ.1.30కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకులు శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కోటి మంది మహిళలను కోటీశ్వరుడు చేయాలనే లక్ష్యంతో పెట్రోల్ బంకును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి జిల్లాకు ఒక పెట్రోలు బంకు ఏర్పాటు చేసేందుకు అవసరమైన ప్రభుత్వ స్థలాలను కేటాయిస్తామన్నారు. మహిళలు తమ కాళ్ళపై నిలబడితే వారి కుటుంబంలోని పదిమందికి సహకరించే విధంగా ఉంటారని, వచ్చిన ఆదాయాన్ని దుర్వినియోగం చేయకుండా తమ పిల్లల భవిష్యత్తుకు ఖర్చు చేస్తారని తెలిపారు. మహిళల అభివృద్ధి ద్వారా వారి కుటుంబం గౌరవంగా బతకడానికి ఉపయోగపడుతుందన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పట్టణ గ్రామీణ ప్రాంతాలు తేడా లేకుండా తెలంగాణ మహిళల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాలలో సహకారము అందిస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీలతో వ్యాపారాలు నిర్వహించుకునేందుకు బ్యాంకు రుణాలను విరివిగా అందించడం జరుగుతుందన్నారు.రాష్ట్రంలో ప్రస్తుతం 60లక్షల మంది మహిళలు చేరినారని, రాబోవు రోజులలో కోటి మంది మహిళలను సంఘాలలో చేర్చే విధంగా మహిళా సంఘం అధ్యక్షులు కృషి చేయాలని కోరారు. ఐకెపి ద్వారా మహిళలకు పెట్రోల్ బంకులు, 600ఆర్టీసీ బస్సుల యజమానులుగా తయారు చేయడం జరిగిందన్నారు. దేశంలో మొదటిసారిగా సోలార్ పార్కుల ద్వారా 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేసి మహిళలు వ్యాపారం చేసుకుని అభివృద్ధి చెందే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. మహిళా సంఘాల సభ్యులకు ఒకే డ్రెస్ కోడ్ అమలు చేసే విధంగా వెయ్యి కోట్ల రూపాయలతో నాణ్యమైన రెండు జతల చీరలు అందించనున్నట్లు ముఖ్యమంత్రి తెలియజేశారు. హైదరాబాదులోని శిల్పారామం లో మహిళా సంఘాల సభ్యులు రూపొందించిన ఉత్పత్తులను కార్పొరేట్ స్థాయిలో మార్కెటింగ్ చేసుకునే విధంగా మూడు ఎకరాల స్థలంలో వెయ్యి కోట్ల రూపాయలతో ఆకర్షణీయమైన మార్కెట్ ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర్ రాజనర్సింహ సీతక్క, జూపల్లి కృష్ణారావు,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ, స్థానిక శాసనసభ్యులు పర్ణిక రెడ్డి, అచ్చంపేట శాసనసభ్యులు వంశీకృష్ణ, శాసనసభ్యులు వాకిటి శ్రీహరి, వీర్లపల్లి శంకర్, చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి, సర్ఫ్ సీఈఓ దివ్య దేవరాజన్, జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com